

గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, ఫిబ్రవరి 18, 2025




### మరోసారి తమ ఔదార్యం చాటుకున్న

## అద్నాన్ కారు వాష్ కంపెనీ సభ్యులు

మెడిపెల్లి ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి )

ఇటువలే మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన



జక్కుల రజిత అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకొని దుబాయ్ లో ఉంటున్న అద్నాన్ కార్ వాష్ కంపెనీ సభ్యులు ఈ నిరుపేద కుటుంబనికి ఆర్థిక సహాయంగా 8000/-రూ"లు తమ మిత్రులద్వారా ఆ డబ్బులను సోమవారం బాధిత కుటుంబనికి అందజేశారు జక్కుల రజిత కుటుంబ సభ్యులు అద్నాన్ కార్ వాష్ కంపెనీ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు.

## సిసి రోడ్డు వేసారు.. మట్టి కట్టలు తొలగించడం మరిచారు..



రుద్రంగి, పిబ్రవరి 17, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఇటీవల గత నెల రోజుల క్రితం ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ చొరవతో అంతర్గత రోడ్లకు సిసి రోడ్లు మంజూరు కాగా అట్టి రోడ్లకు సిసి రోడ్డు వేసారు. అయితే నేవూరి పల్లెకు వెళ్ళే దారిలో సిసి రోడ్డు వేసి కట్టలు కట్టి కొన్ని రోజులు నీరు పట్టారు. అయితే 10 - 15 రోజుల వరకు క్యూరింగ్ చేయాలి. ఇప్పటికి నెల రోజులు గడుస్తున్న నీరు పట్టడం లేదు, కట్టలు తీసివేయడంలేదని వాహనదారులు, పాదాచారులు తమ ఆవేదన వ్యక్తం చేసారు. ఎంఎల్ఏ లక్షలు ఖర్చు పెట్టి సిసి రోడ్లు వేయిస్తే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని అటుగా వెళ్ళే వారు అంటున్నారు. ఈ రోడ్డులో వాహనాలు నడపడానికి ఇబ్బందిగా ఉందని చుట్టు తిరిగి వేరే మార్గం నుండి గమ్యం చేరవలసి వస్తుందని వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత కాంట్రాక్టర్లు తక్షణమే సిసిపై ఉన్న మట్టి కట్టలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## రుద్రంగిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



రుద్రంగి, పిబ్రవరి 17, (ప్రజాకలం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చెట్లు నాటారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, గ్రామ కార్యదర్శి దయ్యాల కమలాకర్, మాజీ వైస్ ఎంపిపి పిసరి భూమయ్య నాయకులు మంచే రాజేశం, చెప్యాల గణేష్, బొడ్డు మల్లయ్య, పూదరి శ్రీనివాస్, కాదాసు లక్ష్మన్, కొడిగంటి శ్యాం, ఉప్పులూటి గణేష్, తలారి నర్సయ్య, ఎల్లాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల లో జరిగిన రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ కరాటే పోటీల లో గెలుపొందిన విద్యార్థులు

ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో బ్రిలియంట్ స్కూల్ కు చెందిన తెలంగాణ లో సీరిసిల్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి అల్ స్టైల్ కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది అందులో పథకాలు సాధించిన 10 ఇయర్స్ విభాగంలో కాటస్ లో బి అనూష్ గోల్డ్ బి రిషి గోల్డ్ ఎస్ వర్షిత్ గోల్డ్ రిత్విక్ గోల్డ్ మోక్షిత్ సిల్వర్ హర్ష వర్ధన్ బ్రౌన్జ్ అవణ శ్రీ బ్రౌన్జ్ కార్తికేయ బ్రౌన్జ్ సాత్విక్ బ్రౌన్జ్ పథకాలు సాధించారు ఈ సందర్బంగా పథకాలు సాధించిన విద్యార్థుల ను బ్రిలియంట్ స్కూల్ సంస్థల చైర్మన్ కుంగు ఫు కరాటే మాస్టర్ అభినందనలు తెలిపారు.




# ఇసుక అక్రమ తవ్వకం, రవాణాపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ - ఇసుక రీచ్‌ల పరిశీలన



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా కలం) ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం, కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను ఆర్డీవో జివాకారెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని, ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలోని శివారులో నిల్వ చేసి ఉన్న డంపు ఇసుక రిచ్ పరిశీలించారు. డంప్ చేసి ఉన్న ఇసుకను వెంటనే సీజు చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో జీవకార్ రెడ్డి, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పసుపు పంటకు రూ.15 వేలు

# గిట్టుబాటు ధరను కల్పించాలి

### - తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి17 (ప్రజాకలం) రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పసుపు పంటకు క్వింటాలుకు రూ.15 వేల గిట్టుబాటు ధరను కల్పించి ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మెట్ పల్లిలో సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పసుపు దిగుబడి తగ్గి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మానసిక ఆవేదనకు గురవుతుండగా దానికి తోడు ప్రస్తుత మార్కెట్లో క్వింటాలుకు సగటు ధర రూ.7వేల నుండి 10,800 రుపాయల వరకు దాటని పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. చెమటోడ్చి పండించిన పసుపు పంటకు మార్కెట్లో ఆశించిన ధర అందని ద్రాక్షగానే మిగిలిపోయిందనీ, పెట్టుబడి కూడా రాని దయనీయ పరిస్థితులతో రైతులు కొట్టుమిట్టాడుతున్నందున ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని అన్నారు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు రాకపోగా అప్పులే మిగులుతున్నందున పసుపు పంట సాగు నుండి రైతులు తప్పుకునే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దేశానికి వెన్నుముక్క అయినందున అలాంటి రైతు కష్టాలపాలు అయితే దేశం కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తూ కనీస గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. పసుపు రైతులు ఒకవైపు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక సతమతమవుతుంటే కొందరు దళారులు నిట్టనిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర లేక ప్రతి ఏడాది ఏడాదికి సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గుతోందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని పసుపు పంటకు రూ.15వేల గిట్టుబాటు ధరను కల్పించేలా చర్యలు తీసుకోని పసుపు రైతులను ఆదుకోని న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు ఐక్యవేదిక నాయకులు కొండ రవీందర్, రాధారపు దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

### - ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

గంగాధర మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించినారు. కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. గంగాధర మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని వారిని కోరారు. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్



కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు , రాజగోపాల్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సత్తు కనుకయ్య,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి, కరుణాకర్, సతీష్,మధు,పడితపల్లి కిషన్, భాస్కర్,వేముల అంజి, ఆనంద్, కిరణ్, నాగేంద్రర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రభురాయుడి స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఫిబ్రవరి 17(ప్రజాకలం ప్రతినిధి )

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో సోమవారం ప్రభురాయుడి స్వామి వారి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.. ప్రభురాయుడి స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమరం, మేడిపల్లి మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఏనుగు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, మాజీ సర్పంచులు లచ్చునాయక్, దువ్వస గంగాధర్, దాసరి గణేష్, ఉత్కం శంకర్ గౌడ్,అంగడి ఆనంద్, బొంగొని రాజా గౌడ్,బాలసని లహరిక మారుతి, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు గంట గంగరాజం,నర్సింగరావు, పిడమల్ల గంగాధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, మైపాల్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, బీసీ సెల్ అధ్యక్షులు ముంజకిషన్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్, సురకంటి రాజిరెడ్డి, బలగం రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, కొత్తపల్లి అజేయ్, పుల్లూరి దేవయ్య, పుట్ట రాజేందర్, గంగారెడ్డి, చెక్కపెల్లి శంకర్, అల్లగట్ట ప్రేమ్, పెద్దిరెడ్డి స్వామి, ఉత్కం అజయ్, రావ్ శ్రీనివాస్, వినయ్ రెడ్డి, లజర్, మరియు ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు...

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

### - రోహిణి పాల డైరీ ఆధ్వర్యంలో పంపిణీ




ఎండపల్లి, ఫిబ్రవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం సోమవారం రోజున గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన రోహిణి పాల డైరీ యజమాని గొల్ల రాజు పరీక్ష ప్యాడులు మరియు పెన్నులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గుండేటి రామచంద్రం మాట్లాడు తూ పదవ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించటకు కష్టపడాలని తెలిపారు ఈ కార్య క్రమంలో పాతగూడుర్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కొప్పుల వెంకటేష్, ఎం.డి హఫీజ్, దాసరి రాజేష్, గుండ తిరుపతి ఎం.డి రఫీక్, గొల్ల రాజు, గొల్లపెల్లి నరేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ఎండి హఫీజ్ తెలిపారు.

### రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం

## సాధించిన విజ్ డమ్ విద్యార్థులు

రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ లో స్పార్కింగ్ విభాగంలో పట్టణానికి చెందిన విస్డమ్ హై స్కూల్ విద్యార్థులు పడకంటి జాహ్నవి, కండ్లపల్లి శశాంక్, కండ్లపల్లి సుశాంత్ లు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వీరితోపాటు దినేష్ సాహిత్య గోల్డ్ మెడల్ లాస్య ప్రియ సిల్వర్ మెడలో సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ ప్రవీణ్ లు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు పెద్దదిక్కు కోల్పోవడంతో రాయికల్ పట్టణ శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ సేవాసమితి భవాని దీక్షా సభ్యుడు కావడం తో భవాని మాల సభ్యులు మరియు కమిటీ సభ్యులతరపున 31600/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోపువారు మధు, శ్రీరాముల సాయి , ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్, సేవాసమితి సభ్యులు మ్యాకల భాను, బూర్ల గోపి, అనుమల్ల సాయి , బొమ్మకంటి నవీన్ , సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఎండపల్లి, ఫిబ్రవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో జగిత్యాల మూల మలుపు వివేకానంద విగ్రహం వద్ద సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఎండపల్లి మండల భారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణి వేశారు ఈ కార్యక్రమం లో ఎలేటి క్రిష్ణారెడ్డి స్వామి క్రిష్ణ మేర్గు జానీ రాజయ్య పడిదం నారాయణ వెంకటేష్ పరంధాములు బుచ్చి లింగయ్య రమణయ్య బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగహన కార్యక్రమం

భీమారం ఫిబ్రవరి 17 ( ప్రజా కలం ప్రతినిధి )

భీమారం మండల కేంద్రం లో సోమవారం సైబర్ క్రైమ్ నేరాలపై, ప్రజలకు అవగహన కలిపిస్తూ, మొబైల్ కు వచ్చే లింకులు, మెసేజ్ ల పట్ల యువకులు, ప్రజలు, అలాంటి. ఆన్లైన్ మోసలా పట్ల ఎంతో అవగాహనా అవసరం ఉందని ఒక్కవేల ఆలా మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలనీ మెడిపెల్లి పోలీస్ బృందం అవగాహనా కలిపించారు

ప్రజాకలం

మంగళవారం, ఫిబ్రవరి 18, 2025

# అవినీతి అంతం ఎప్పుడు

ప్రపంచంలోని అత్యంత అవినీతి దేశాల జాబితాను ప్రతి సంవత్సరం "ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ "విడుదల చేస్తుంది. ఈ సంస్థ అంతర్జాతీయంగా అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తోంది.అవినీతి సూచిక 2024(కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (అఖఎ))ను విడుదల చేసింది. ప్రభుత్వ రంగంలో అవినీతి ఎంతవరకు ఉందో సంబంధిత నిపుణులు, వ్యాపారవేత్తలు అంచనా వేస్తారు. దాని ఆధారంగా దేశాలకు స్కోరును ఇస్తారు. ఆ స్కోర్ ఆధారంగా ఈ సూచికను రూపొందిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అవినీతి ఒక తీవ్రమైన, ప్రమాదకరమైన సమస్యగా కొనసాగుతున్నట్లు ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ పేర్కొంది. మొత్తం 180 దేశాలకు ర్యాంకులు కేటాయించిన ఈ సూచికలో.. 0 నుంచి 100 వరకు స్కోర్లు ఉంటాయి. ఆ స్కోరు ఆధారంగా ర్యాంకు కేటాయించబడుతుంది. ప్రభుత్వ రంగంలో చోటుచేసుకున్న అవినీతి ఆధారంగా సీపీఐ అవినీతి స్థాయిని సున్నా(అత్యంత అవినీతి) నుంచి 100(అస్సలు అవినీతి లేనిది) స్కోరు ఇచ్చింది.అయితే ఇందులో ఎక్కువ, తక్కువ అవినీతి జరిగే దేశాలు ఉన్నాయి. 2024 సంవత్సరానికి కరప్షన్ ప్రిస్ప్టివ్ ఇండెక్స్ ప్రకారం.. డెన్మార్క్ ప్రపంచంలోనే అతి తక్కువ అవినీతి దేశంగా నిలిచింది. తరువాత ఫిన్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్ దేశాలు ఉన్నాయి. ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక భారతదేశాన్ని 96వ స్థానంలో నిలిపింది. గత సంవత్సరం ర్యాంక్ కంటే మూడు స్థానాలు వెనుకబడి ఉంది.నిపుణులు, వ్యాపారవేత్తల ప్రకారం.. ప్రభుత్వ రంగ అవినీతి స్థాయిలను బట్టి ఈ సూచిక 180 దేశాలు, భూభాగాలను ర్యాంక్ చేస్తుంది. జీరో నుండి 100 వరకు స్కేల్‌ను ఉపయోగిస్తుంది. ఇక్కడ "జీరో" అనేది అత్యంత అవినీతి, "100" ఉంటే ఎలాంటి అవినీతి లేదని అర్థం. 2024 నివేదిక ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో అవినీతి ప్రమాదకరమైన సమస్య అని హైలైట్ చేసింది. కానీ చాలా దేశాలలో మంచి కోసం మార్పు జరుగుతోంది.కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్‌లో ఇండియా కేవలం 39 పాయింట్లు మాత్రమే సాధించింది. దీంతో అవినీతి అవగాహన సూచికలో భారత్ 93వ స్థానంలో నిలిచింది. ఇంతకు ముందుకూడా భారత్ ఇదే స్థానాల్లో ఉంది. 2022కి, 2023కి ఇండియాలో అవినీతిలో పెద్దగా ఏమీ మారలేదని నివేదిక చెబుతోంది. 2023లో భారతదేశం ర్యాంక్ 93గా ఉంది. భారతదేశ పొరుగు దేశాలలో, పాకిస్తాన్ (135), శ్రీలంక (121) వాటి తక్కువ ర్యాంకింగ్‌లతో ఇబ్బంది పడుతుండగా, బంగ్లాదేశ్ 149 వద్ద మరింత వెనుకబడి ఉంది. ఈ ర్యాంకింగ్‌లో చైనా 76వ స్థానంలో ఉంది. అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాల నుంచి రష్యా, వెనిజులా వంటి నిరంకుశ దేశాల వరకు అనేక దేశాలు దశాబ్దానికి పైగా అత్యంత దారుణమైన ర్యాంకింగ్‌ను ఎదుర్కొన్నాయి.అమెరికా 69 పాయింట్ల నుండి 65కి పడిపోయి, గతంలో 24వ స్థానంలో నుంచి 28వ స్థానానికి చేరుకుంది. ఇతర పాశ్చాత్య దేశాలలో ఫ్రాన్స్ నాలుగు పాయింట్లు దిగజారి 67కి చేరుకోగా, జర్మనీ మూడు పాయింట్లు దిగజారి 75కి, మూడు స్థానాలు దిగజారిన కెనడాతో సమానంగా ఉంది.అవినీతి అంటే లంచం ఇవ్వడమే కాదు. ఈ సూచికను రూపొందించేటప్పుడు చాలా విషయాలు అవినీతిలో భాగంగా పరిగణిస్తారు. సీపీఐ ఇండెక్స్ 2024 ప్రకారం భారతదేశం 38 స్కోరుతో 96 స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే భారత్ లో అవినీతి పెరిగినట్లు ఈ సూచి ప్రకారం తెలుస్తోంది. గతేడాది భారత్ 39 స్కోరుతో 93వ స్థానంలో నిలవగా.. ఈ సారి మూడు స్థానాలు దిగజారి 96కు చేరింది. భారతదేశం 2023లో 39, 2022లో 40 స్కోరును పొందింది. గత 10 సంవత్సరాల భారత గణాంకాలను పోలిస్తే దేశంలో అవినీతి పెరిగిపోయింది. 2014లో భారత్ 85వ స్థానంలో ఉండగా.. పదేళ్లలో భారత్ 11 స్థానాలు దిగజారి 96వ స్థానానికి చేరుకుంది.సీపీఐ ఇండెక్స్ 2023 నివేదికలో భారతదేశం 39 స్కోరుతో 93వ స్థానంలో నిలిచింది. ఓవరాల్‌గా చూసుకుంటే భారత్ స్థానంలో ఎలాంటి మార్పు లేదని నివేదిక తెలిపింది. 2022లో ఇండియా ఓవరాల్ స్కోర్ 40 కాగా, 85వ ర్యాంకులో ఉంది. పాకిస్థాన్ 29, శ్రీలంక 34 ర్యాంకులతో ఉన్నాయి. ప్రపంచబ్యాంక్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం, ప్రైవేట్ రిస్క్ కన్సెల్టింగ్ కంపెనీలు, థింక్ ట్యాంకులు సహా మరో 13 ఇతర వనరుల నుంచి డేటాను సేకరించి ట్రాన్స్‌పరెన్స్ ఇంటర్నేషనల్ ఈ నివేదికను విడుదల చేసింది.భారత పొరుగు దేశాలలో చైనా 43 పాయింట్లతో 76వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్ 2023లో 133వ స్థానంలో ఉండగా.. తాజా సూచికలో దాని ర్యాంకింగ్ 2 పాయింట్లు తగ్గి 135కి చేరుకుంది. పాకిస్థాన్ 2024లో కేవలం 27 పాయింట్లు మాత్రమే సాధించింది. గతేడాది పాకిస్థాన్ పాయింట్లు 29 మాత్రమే. శ్రీలంక ర్యాంకింగ్ 121వ స్థానంలో ఉండగా.. బంగ్లాదేశ్ లో కూడా అవినీతి పెరిగి 149వ స్థానానికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పనిచేయడంలో అవినీతి ఒక ప్రధాన అడ్డంకిగా మారుతోందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. రికార్డు స్థాయిలో గ్లోబల్ వార్మింగ్, ఆకస్మిక వాతావరణ మార్పులు, ప్రజాస్వామ్యంలో క్షీణత, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పు నాయకత్వంలో క్షీణత ఉన్నాయి. ఈ పరిస్థితిలో ప్రపంచం వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. అవినీతి ఆ పోరాటాన్ని మరింత కష్టతరం చేస్తోంది.ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల వ్యక్తిగత వినియోగం, ప్రభుత్వ రంగంలో పెరుగుతున్న అవినీతి, ప్రభుత్వ రంగంలో అవినీతిని ప్రోత్సహించే నిబంధనలను అమలు చేయడం, సివిల్ సర్వీస్‌లో బంధువుల నియామకం, అవినీతి కేసుల నమోదు, అలాగే సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఇలా ఎన్నో రకాల విషయాలను పరిగణలోకి తీసుకుని జాబితాను తయారు చేసి విడుదల చేస్తారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రాయికల్ , ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి) స్నేహితులు కేవలం ఆనందంలోనే కాదు ఆపద సమయంలోనూ అండగా ఉంటారని నిరూపించారు.మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్(29) గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతనితో పాటు 2010-2011లో పదవ తరగతి చదువుకున్న మిత్ర బృందం ప్రశాంత్ కుటుంబానికి తమ వంతుగా 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు, వట్టిమల్ల శ్రీనివాస్ ఆర్మూరు రవి పెరుమండ్ల నరేష్, కండ్లపెల్లి రాజశేఖర్ కంటే నవీన్ వేములవాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీ క్రింద ట్రాక్టర్లు ఇప్పిస్తామని మోసం చేసి లక్షలు కాజేసిన ముఠా

### - వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పి రఘు చందర్



ఎండపల్లి, పెగడపల్లి ఫిబ్రవరి 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల కు చెందిన చంద్రమౌళి, బతికేపల్లి గ్రామానికి చెందిన మల్లేశం, చింతకింది కిషోర్ అను వ్యక్తులు ముగ్గురు కలిసి ఎన్ ఏ పి ఎస్ అనే సంస్థ ద్వారా రైతులకు 40% పర్సెంట్ సబ్సిడీ క్రింద ట్రాక్టర్లు ఇప్పిస్తామని బత్కేపల్లి, నందగిరి గ్రామం లోని ఆరుగురు అమాయక పు రైతులను నమ్మించి వారి వద్ద నుంచి దాదాపు 36 లక్షల రూపా యలను వసూలు చేసి అందులో నుండి దాదాపు 10 లక్షల వరకు డౌన్ పేమెంట్ గంగాధర లోని శ్రీ వేంకట సాయి ఎంటర్ ప్రైజెస్ జాన్ డియర్ ట్రాక్టర్ షోరూం యాజమాన్యం వారి ప్రోద్బలంతో వారికి ట్రాక్టర్లు ఇప్పించి అట్టి అమాయకపు రైతులకు తెలియ కుండా సబ్సిడీ కోసమని వారి సంతకాలు తీసుకొని ఈఎంఐ కట్టుకునే విధంగా పై ముగ్గురు కలిసి ప్రాసెస్ చేసి మిగిలిన సుమారు 26 లక్షల రూపాయలను తలో కొంత మొత్తంలో తమ సొంత అవసరాలకు వాడుకొని రైతులను మోసం చేసిన మన్నె మల్లేశం, చింతకింది కిషోర్, కామెర చంద్రమౌళి అను వ్యక్తులను పెగడపల్లి పోలీసులు మల్యాల సీఐ నీలం రవి ఎస్సై చుంచు రవికిరణ్ లు సోమవారం రోజున పట్టుకొని జగిత్యాల కోర్టు ముందు ప్రవేశపెట్టడం జరిగిందని ఇదే కామెర చంద్రమౌళి కి చెందిన ఎన్ఎపిఎస్ అనే ప్రైవేట్ సంస్థపై మంచిర్యాల లో చాలామంది రైతులను ఇదేవిధంగా మోసం చేసినందుకు గత సంవత్సరం నవంబర్ నెల లో కూడా మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదైనట్లు తెలిసిందని అదేవిధంగా పెగడపల్లి మండల ప్రాంతంలో కూడా పైన తెలిపిన విధంగా ఈఎంఐ క్రింద ఆరుగురు అమాయకపు రైతుల కు ట్రాక్టర్లు ఇప్పించినట్లు వారిని మోసగించు ట లో సహకరించిన శ్రీ వేంకట సాయి ఎంటర్ ప్రైజెస్ జాన్ డియర్ ట్రాక్టర్ షోరూం యాజ మాన్యం వారి పై కూడా దర్యాప్తు జరుపుతున్నట్టు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరాలను వెల్లడించినారు.

## మహాశివరాత్రి జాతర మహోత్సవ అన్నదానానికి చేయూత




రుద్రంగి, పిబ్రవరి 17, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఈ నెల 26న మహాశివరాత్రి జాతర మహోత్సవం జరుగనుంది. ఈ మహోత్సవంలో భక్తులకు ఆలయ కమిటి సభ్యులు అన్నదానం ఏర్పాటు చేయగా అట్టి అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్ లో స్థిరపడిన మానాల గ్రామస్థుడైన గుగులోత్ ప్రకాష్ అనే వైద్యుడు 15 క్వింటాళ్ల బియ్యం సోమవారం ఆలయ కమిటి చెర్మెన్ కు అందజేసారు. ఈ సందర్భముగా ప్రకాష్ ని సన్మానించి స్వామి వారి ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో తూం జలపతి, కొండ రాజేందర్, జక్కు మోహన్, పిసరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### - ఆలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సంజయ్



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా కలం)కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆరపేట శివాలయం ప్రాంగణంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా ఆరపేట శివాలయంలో మొదట ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో అన్ని రంగాలలో ముందించిన కేసీఆర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని రానున్న రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు కౌన్సిలర్ కిషోర్ లంక గంగాధర్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ జావిద్ భిన్నత్ సత్యం గజం రవి మేకల సాగర్ అతిరథులు పాల్గొన్నారు

## మెట్పల్లి ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి

### - పార్టీ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా కలం) ఎక్సైజ్ సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్ తెలిపారు. సోమవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి ఎక్సైజ్ సిఐగా బాధ్యతలు చేపట్టిన నుండి ప్రజలకు అందుబాటులో ఉండకుండా విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల నిర్వహణపై సమాచారం అందించేందుకు ఫోన్ చేసిన స్పందించకుండా అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైన్స్, బెల్ట్ షాపుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు ఉన్న ఎక్సైజ్ సిఐ మాత్రం ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు. వైన్స్, బెల్ట్ షాపుల నుండి మామూళ్లు వసూలు చేయడం ఎక్సైజ్ అధికారికి అలవాటుగా మారిందని, నిబంధనలకు విరుద్ధంగా, బహిరంగంగా రోడ్డుపై కూర్చోబెట్టి మందుబాబులను ప్రోత్సహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ప్రభుత్వ



విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న ఇలాంటి ఎక్సైజ్ సిఐని పై అధికారులు తక్షణమే సస్పెండ్ చేయాలని లేదంటే భవిష్యత్తులో మహిళలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, మహమ్మద్ రైస్, మహమ్మద్ ముఖిమ్, కాంగ్రెస్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, తహసీన్, పాపేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంకు నగదు వితరణ

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా కలం)దేవిక ఎంటర్ప్రైజెస్, ఫర్నిచర్ ద్యావనపల్లి రమేష్ అక్షరాల ఒక లక్ష పదకొండు వేల నూట పదకొండు రూపాయలను విరాళంగా ఇచ్చి మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారిని వారి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు గుంటుక గౌతమ్, అన్నం నాగరాజ్,ప్రధాన కార్యదర్శి భీమనాథ్ సత్యనారాయణ కోశాధికారి బేతు భాస్కర్,సహాయ కార్యదర్శి నడికట్ల సత్యనారాయణ,ద్యావనపల్లి ప్రసాద్,సాంస్కృతిక కార్యదర్శి వాసాల నరేష్, కార్యవర్గ సభ్యులు గురుడు హన్మాండ్లు, దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి చిన్న చిన్నయ్య, రాంపెల్లి శ్యామ్ మరియు అడేపు రమణ,పసునూరి వివేకానంద్, గోవర్ధన రవీందర్, గుంటుక మహేష్, బోగ వేణుగోపాల్, గుంటుక మురళి, ఎనగందుల గంగాధర్,నడికట్ల రమేష్, జోగ జగదీశ్వర్, అల్లే సంతోష్, అలకట్టు గోపి, చెన్న గంగారం,గాజెల్లి రాందాస్, ధర్మపురి నంద కుమార్, నడికట్ల గంగాధర్, బచ్చు నర్సయ్య, బొద్దుల దశరథం, పెండెం రాములు, నడికట్ల మహేందర్, ద్యావనపల్లి వినోద్, నడికట్ల దిలీప్,ద్యావనపల్లి కార్తీక్, వంగరి ద్విజేంద్రనాథ్ పాల్గొన్నారు.

## తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆరే రావాలి

### - పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

### - కేసీఆర్ జన్మదిన సందర్భంగా వృక్షార్జన, రక్తదాన శిబిరం,వార్డు వార్డున,గ్రామ గ్రామాన కేక్ కటింగ్ లతో ఉత్సాహంతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు పార్టీ శ్రేణులు సంబరాలు



పెద్దపల్లి,ఫిబ్రవరి17:(ప్రజాకలం ప్రతినిధి)తెలంగాణకు తిరిగి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రే రావాలని పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో నియోజవర్గ యువకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,రక్తదానం చేసిన యువకులకు శీతల పానీయాలు,వారికి రక్తదానం చేసినట్లు సర్టిఫికెట్లు పంపిణీ చేసి జన్మదిన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు ఆనాటి ఉద్యమ సారథి తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారని,గ్రామ గ్రామాన, పట్టణంలో వార్డు వార్డులో కేక్ కట్ చేసి,గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా,ఒకవైపు కేక్ కట్ చేసి సంబరాలతో పాటు మొక్కలు నాటి వృక్షార్చన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ శ్రేణులు చేపడుతున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో,బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వృక్షార్జన కార్యక్రమాన్ని చేపట్టిన పాటు,జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి,యువకులు ఈ సందర్భంగా రక్తాన్ని దానం చేయడం అభినందనీయమనీ అన్నారు.తొలి తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భగవంతుడు వారికి ఆరోగ్యాన్ని,ఆనందాన్ని, సంతోషాన్ని ఇవ్వాలని మళ్లీ తిరిగి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టి తెలంగాణ ప్రజలందరికీ మరింత గొప్ప సేవ చేయాలన్నారు.మా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరి తరపున, ఇక్కడున్న నాయకుల అందరి తరపున మరొక్కసారి కేసీఆర్ కి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మమతారెడ్డి,పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,పెద్దపల్లి మండల పార్టీ ఇన్చార్జి బండారి శ్రీనివాస్ గౌడ్,టి ఆర్ ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ మోబినోద్దీన్,వార్డు మాజీ కౌన్సిలర్లు,మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,పాక్స్ డైరెక్టర్లు,మాజీ గ్రామాల వార్డు సభ్యులు,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు,బి ఆర్ ఎస్ పట్టణ వార్డు అధ్యక్షులు,నాయకులు కుటుంబ సభ్యులు లతోపాటు,రక్తదానం చేసిన వారు ఉప్పు రాజ్ కుమార్,లైసెట్టి బిక్షపతి,గుండేటి మధు యాదవ్,జక్కుల శ్రీకాంత్,డి శ్రీనివాస్,నెత్తెట్ల సతీష్,బొంకురి నిఖిల్, టి వెంకటేష్,మెట్టు సమ్మయ్య గౌడ్,గుండేటి మహేందర్,ఎం ప్రశాంత్, పి శ్రీనివాసరెడ్డి,మహమ్మద్ అభుమియా,కాంతాల వీరయ్య,జి మహేష్ తదితరులు రక్తదానం చేసిన వారిలో ఉన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భీమారం విద్యార్థులు

భీమారం ఫిబ్రవరి 17(ప్రజా కలం ప్రతినిధి ) భీమారం పాఠశాలలోచదువుతున్న అంతడుపుల శ్రీహర్ష కొత్తపల్లి హర్ష వర్ధన్ ఆడ కృష్ణ గుండేటి ప్రణీత్,జిల్లా మణి అమృత్‌తొట్ల రిషి వర్ధన్‌పుప్పాల రఘువీర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారనీ.వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ తెలిపారు వీరిని ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్తేరు రాణీ, నవ్యమరియు గ్రామ మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ-రఘు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్ ఏఏపి చైర్మన్ డిండిగల లావణ్య , మాజీ ఉపసర్పంచ్ బసవరాజుల రాజు మాజీ ఎస్ఎంసి చైర్మన్ నాంపల్లి లక్ష్మి-నర్సయ్య, గ్రామస్తులు అభినందించారు ...



## న్యాయవాద చట్టాలకు పుస్తకాలు అందజేత



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా కలం)క్రిమినల్ కేసులకు సంబంధించిన నూతన చట్టాలకు చెందిన బి.ఎన్.ఎస్, బి ఎన్ ఎస్ ఎస్ ,బి ఎస్ ఏ, బుక్స్ ను వేంపేట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి రూపొందించగా, సోమవారం మెట్ పల్లి న్యాయవాదులకు బుక్స్ ను మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అందజేశారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి, క్రిమినల్ నూతన చట్టాలకు సంబంధించిన బుక్స్ ను అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ న్యాయవాదులు శంకర్ రెడ్డి శేఖర్ గోపి మారుతి నర్సాగౌడ్ రాజేందర్, వలియుద్దీన్, రాజారామ్, చిరంజీవి, వేణు, చైతన్య, లక్ష్మణ్, అశోక్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చట్టపరమైన చర్యలు

**- ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఏ అనిల్ కుమార్**



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల్ ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన ముక్కెర శ్రీకాంత్ అనే వ్యక్తి యొక్క రాయల్ ఎన్ఫీల్డ్ అను బండికి శబ్దం ఎక్కువగా వచ్చుటకు అదనంగా సైలెన్సర్ పెట్టడం వలన ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినందుకుగాను అతని బండి యొక్క సైలెన్సర్ తీపించడం జరిగినది. ఇక మీదట ఎవరైనా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రూల్స్ పాటించనివారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది మరియు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి.

## సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నియామకం



మల్లాపూర్ ఫిబ్రవరి 17 ( ప్రజా కలం ప్రతినిధి) సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం మరియు తెలుగు పెరియార్ జయ గోపాల్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగపల్లి హైదారాబాద్ లో తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కొన్ని సంవత్సరాలు గా ఉద్యమాల్లో చురుగ్గా న్యాయమైన పోరాటాల్లో పాల్గొంటూ మూడ నమ్మకాలను నిర్మూలించేందుకు తనదైన శైలి లో ముందుకు సాగుతున్న మోర్తాడ్ అన్వేష్ ను సైంటిఫిక్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వేధంత్ మౌర్య నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోర్తాడ్ అన్వేష్ మాట్లాడుతూ మూడ నమ్మకాలను కలరస్తూ సైన్స్ విధానాన్ని పెంపొందించే దిశా గా సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఓ యు ప్రిన్సిపాల్ కాసిం,ప్రజా కవి జయరాజ్,శాస్త్రీయ దృక్పథం విజ్ఞాన దర్శిని రమేష్,నాస్తిక రాజేష్, శివ కల్యాణి ,ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం



గోదావరిఖని, ఫిబ్రవరి 17 : (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన రామగుండం ఆర్జీ-1 ఏరియా జిఎం లలిత్ కుమార్ ను కలిసి సమస్యలు పరిష్కరించాలని సోమవారం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు ఎదుర్కొంటున్న నాణ్యతలేని షూస్, హెల్మెట్ నాణ్యతతో కూడిన పరికరాలు ఉద్యోగ కార్మిక సోదరులకు సకాలంలో అందించాలని పేర్కొన్నారు. సింగరేణి విధులకు అనుకూలంగా క్యాంటీన్ వేళలు పనిచేయాలని, కార్మికులకు తదితర తినుబండారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఓసి 5 లో యంత్రాలు చెడిపోయి ఉండడం వలన ఉత్పత్తికి నష్టం జరుగుతుందనీ యంత్రాలు కొనుగోలు చేసి, ఉత్పత్తిలో భాగం కావాల్సిందిగా తెలిపారు. సి ఎస్ పి కోల్ లిఫ్టింగ్ సమయంలో విపరీతమైన దుమ్ము దూళి లేస్తుందనీ వాటర్ స్ప్రే చేసి దుమ్ము ధూళి నీ అరికట్టాలని అన్నారు. ఎస్ ఎన్ పి సి డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డుల డ్యూటీలలో లైటింగ్, ఎత్తైన గోడలు నిర్మించి దొంగతనాలు అరికట్టేందుకు వాకీటాకీలను ఇప్పించుటకు దోహదపడాలని అన్నారు. సింగరేణి కార్మికులు కుటుంబాల కు సరైన ఫిల్టర్ గోదావరి నీటిని రోజువారిగా ఆ%శీ%దించాలని, సింగరేణి ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంట్లను మరమ్మతులు చేసి కార్మికులకు, ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలి కోరారు. కోవిడ్ సమయంలో ఎన్ మైనస్ ప్లేడేపిహెచ్డీలను కొనసాగించాలని మహిళా కార్మికురాలు ప్లేడేలు పీహెచ్డీలు విధులు నిర్వహించుటకు అవకాశం కల్పించాలన్నారు. మారుపేరులతో సతమతమవుతున్న విజిలెన్స్ లో విచారణల పేరుతో పెండింగ్ లో ఉన్న కార్మికుల డిపెండెంట్ లకు నూతన ఉద్యోగాలు కల్పించుటకు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్మికుల నివాసం ఉండే రోడ్లను మరమ్మతులు చేయాలని క్వార్టర్ రిపేరు లను, అవకతవకలు జరగకుండా చూడాలని తదితర 16 డిమాండ్లతో సమస్యలు పరిష్కరించి కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్ము రాజన్న,ఆర్జీ రీజియన్ ఉపాధ్యక్షులు మిర్జా ఫయాజ్ బేగు, పోగుల శేఖర్,ఆర్జీవన్ ఉపాధ్యక్షులు ఈ రాయ పోశం, ఔరగొండ బీరయ్య, ఉదయ్, వెంకటేష్,ఏ. రాజ్ కుమార్ సింగరేణి కార్మికుల మారుపేర్ల బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికోసం విజ్ఞన్నా యువసేన అండదండ

**- నిరంతర సేవా కార్యక్రమాల్లో అల్లం**

**- మంచం పట్టిన యువకుడికి చేయూతనిచ్చిన వినోద్ రెడ్డి**

కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 17:(ప్రజా కలం ప్రతినిధి)పెద్దపల్లి విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన నిట్టూరి కిరణ్ కుమార్ అనే పేషెంట్ కు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.రెండు దశాబ్దాల కాలంగా నిరంతరం సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అల్ల%శీ% వినోద్ రెడ్డి స్పందించి కిరణ్ కుమార్ కొద్దిగా రోజులుగా మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న యువకుడికి చేయూతని చ్చారు.ఓ మిత్రుడు ద్వారా సమాచారం తెలుసుకున్న వినోద్ రెడ్డి చలించి నెల నెల మందులు సైతం కొనుక్కోలేని దీన స్థితిలో ఉన్న కిరణ్ కుమార్ వద్దకు స్వయంగా వెళ్లిన అల్ల%శీ% వినోద్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి గమనించి..విచారం వ్యక్తం చేసి విజ్ఞన్న యువసేన వంతుగా ఇ సాయాన్ని అందించారు.ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావుపై అపారమైన గౌరవంతో విజ్ఞన్న యువసేనను స్థాపించి ఆపదలో ఉన్నవారికి విజ్ఞన్న యువసేన పక్షాన సహాయాన్ని అందిస్తున్నామన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో 20 ఏళ్లకు



పైగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. విజ్ఞన్న యువసేన సేవా కార్యక్రమాలు మునుముందు ఉంటాయన్నారు.నిజమైన నిరుపేదలకు సాయం అందించడమే విజ్ఞన్న యువసేన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్,నిట్టూరి ప్రభుదాస్,అమృత ఆసంపల్లి బుచ్చయ్య,ఎడెల్లి రాములు,ఇంద్ర,తదితరులు పాల్గొన్నారు.పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు విజ్ఞన్న యువసేన పక్షాన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి,ఫిబ్రవరి17:(ప్రజాకలం ప్రతినిధి) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు.సోమవారం పట్టణం కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎమ్మెల్సీ భాను ప్రసాద్,ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి బండారి శ్రీకాంత్ తో పాటు పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవలని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు.ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా



ఉంటుందని రైతు రుణమాఫీ,రైతు భరోసా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఐదు వందలకే గ్యాస్ సిలిండర్,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టభద్రులు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,డైరక్టర్లు,సింగల్ విండో చైర్మన్లు,డైరక్టర్లు,తాజా మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, ఫిబ్రవరి 17: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని ఆర్ఆర్ గార్డెన్స్ లో జరిగిన రామగుండం నియోజకవర్గం కు సంబంధించిన పట్టభద్రులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఈ నెల 27న జరగనున్న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుజిత్ రావు ను కలిసిన మెట్ పల్లి ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా కలం) టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ను సోమవారం ప్లంబర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు సుజిత్ రావు కు వారి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారి సమస్యలకు కృషి చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సింగరపు అశోక్, ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మెట్ పల్లి ఎన్ ఎస్ యూ ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ



రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ కొయ్యడి మహిపాల్ తలారి రాజేష్ మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు జక్కుల సాగర్ మరియు బోదసు జలపతి గుజ్జుల మోహన్ రెడ్డి బొలిశెట్టి నారాయణ దొంగ గంగారెడ్డి దుగ్యాల రాజేశ్వరరావు ఇద్దం సుధీర్ రెడ్డి జకిలేటి జకిలేటి హరీష్ రావు బేతి మల్లారెడ్డి వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు....

## బుగ్గారం లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి : బుగ్గారం మండల కేంద్రం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం సోమవారం రోజున బుగ్గారం తెరాస పార్టీ మండల అధ్యక్షులు గాల్పెల్లి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణం లో పార్టీ కుటుంబం సభ్యులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బానసంచ పెల్చారు. అలాగే జన్మదినం పురస్కరించుకొని మొక్కలు నాటారు. బల్లూరి వెంకటేశ్వర్ రావు, సతీష్ రావు లు ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులకు పండ్లు, స్వీట్స్ అందించారు. అనంతరం మాట్లాడుతూ కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తి తో సకల జనుల మద్దతు తో ప్రతేక తెలంగాణ రాష్ట్రం సాధించారు. ప్రజలకు అవసరాలు తీర్చడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అందరి మనస్సు లు గెల్చుకున్నారు. ఇదే స్ఫూర్తి మళ్ళీ రాబోయే రోజుల్లో తెరాస పార్టీ అధికారం లో కి వస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో చిర్నెని మల్లేశం, పొన్నం సత్తన్న, కట్ట రాజేందేర్, దశర్తి చంద్రమోహన్, మూల శ్రీనివాస్, అబ్దుల్ రహమాన్,లింగం రెడ్డి, జగన్, తిరుపతి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదు దారుల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరించిన సిపి..

గోదావరిఖని, ఫిబ్రవరి 17: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ నేరుగా ఫిర్యాదుదారుల వద్దకు వచ్చి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తు లను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని రామగుండం పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు.



# లంబాడీల ఆరాధ్య దేవుడు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్

- బంజారాలను చైతన్యం పరచడంలో సేవాలాల్ కీలక పాత్ర పోషించారు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 17(ప్రజాకలం ప్రతినిధి )

సంత్ సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన బోధనలు, ఆచరణలను పాటిస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజారాలను చైతన్యపరచడంలో సేవాలాల్ కీలక పాత్ర పోషించారన్నారు. జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసావాదని గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాక్ మేనేజర్ యాదగిరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# తల్లాడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



తల్లాడ ఫిబ్రవరి 17,( ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు బడుగు బలహీన వర్గ ప్రజల పక్షపాతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొని వారు మాట్లాడుతూ ఈనాడు తెలంగాణ ఇంత స్వేచ్ఛ, స్వచ్ఛ వాతావరణంలో ఉందంటే కేవలం కెసిఆర్ అఖంటిత సంకల్పం మాత్రమేనని ఈ సందర్భంగా వారు ఆయన సేవలను కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం వినూత్నమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధనలోనే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ నియోజకవర్గాన్ని మరింత ప్రగతి పదంలో నడిపించి ప్రగతిని మరింత ప్రజలకు పరిచయం చేశాడని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహనరెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు బద్ధం కోటిరెడ్డి, జి వి ఆర్, కేతినేని చలపతి రావు,వజ్రాల రామిరెడ్డి,కోడూరు వీర కృష్ణ,కటిక నరసింహారావు, కాంపాటి జమలయ్య, నరసింహారావు,దగ్గుల రాజశేఖర్ రెడ్డి,రేగళ్ల సత్యం, నాయుడు శీను,నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి,సంఘసాని శీను,తదితర మండల నాయకులు పాల్గొన్నారు...

# విగ్రహా ఆవిష్కరణకు అధికారులకు వినతి పత్రం



తల్లాడ: ఫిబ్రవరి 17 (ప్రజాకలం న్యూస్):

స్థానిక రెగ్యులర్ సెంటర్లో ఇటీవల ఏర్పాటు చేసిన వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ అనుమతులకు సోమవారం తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు, పంచాయతీ ఈవో కు వినతి పత్రం అందించారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి వాజ్పేయి అని అలాంటి మహానుభావుడు విగ్రహం ఏర్పాటుకు పూర్తి సాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సంగీతం సాయిచంద్, రాయల రమేష్, చౌడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వినోద్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

తల్లాడ ఫిబ్రవరి 17 (ప్రజాకలం న్యూస్ ):

రాష్ట్ర బిజెపి నాయకులు ఖమ్మం జిల్లా పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును సత్తుపల్లి సంగీతం సాయిచంద్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కు సంబంధించి ఓటింగ్ విధానం ఎలక్షన్ నీ ఎలా విజయవంతం చేయాలి తదుపరి అంశాలపై చర్చించారు.భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న పులి సర్వోత్తమ రెడ్డి గెలుపుకి జనసేన పార్టీ తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా తాండ్ర వినోద్ రావు కోరారు. బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని జనసేన పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. రానున్న ఏ ఎన్నికలలో అయినా బిజెపికి తమ తరఫున తమ పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు సంగీతం సాయిచంద్, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి నరేష్, అధ్యక్షులు శివాజీ మిరియాల, జనరల్ సెక్రెటరీ కొమ్మ గిరి శరత్, మండల అధ్యక్షులు అప్పారావు, సత్తుపల్లి మండల సెక్రెటరీ నాగబాబు జనసేన కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.





# టివి9 ఫుట్బాల్ టాలెంట్ హంట్ ప్రోగ్రాం

-అత్యంత ప్రతిభావంతమైన నైపుణ్యం కలిగిన 20 మంది బాల,బాలికలను ఎంపిక....

-బాల,బాలికలను ఎంపిక చేసి ఆస్ట్రియా, జర్మనీ దేశాలలో శిక్షణ...

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):

ఫుట్బాల్ మహాయజ్ఞం గా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఫుట్బాల్ క్రీడలో అత్యంత ప్రతిభావంతమైన నైపుణ్యం కలిగిన 20 మంది బాల,బాలికలను ఎంపిక చేసి ఆస్ట్రియా, జర్మనీ దేశాలలో శిక్షణ... ఫైనల్ రౌండ్ సెలెక్షన్ ట్రయల్స్ కు ఎంపికైన నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ క్రీడాకారుడు రాచూరి వెంకటసాయి.

క్రీడాకారుడిని ఘనంగా అభినందించిన ఎస్ పి.శరత్ చంద్ర పవార్...క్రీడాకారుడిని ఘనంగా అభినందించిన ఎస్ పి.శరత్ చంద్ర పవార్...టివి9 ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫుట్బాల్ టాలెంట్ హంట్ ప్రోగ్రాం ఫుట్బాల్ టైగర్స్ , టైగ్రెసెస్ ఎంపికలలో భాగంగా ఈనెల 14,15 తేదీల్లో సౌత్ ఇండియా సెలక్షన్స్ బెంగళూరు రాష్ట్రంలో జరిగిన ట్రయల్స్ లో అద్భుతమైన ఫుట్బాల్ ఆట ద్వారా నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన రాచూరి వెంకటసాయి వచ్చే మార్చి నెలలో 8, 9 తేదీల్లో ఢిల్లీలో జరిగే ఫైనల్ రౌండ్ సెలక్షన్ కు ఎంపికైనాడని, తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక క్రీడాకారుడని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు బొమ్మపాల గిరిబాబు తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్చంద్ర పవార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ క్రీడాకారున్ని ఉద్దేశించి మాట్లాడుతూ..... టీవీ9 టాలెంట్ హంట్ ఫుట్బాల్ టైగర్స్ మరియు ట్రైగ్రెస్సెస్ ఫైనల్ రౌండ్ కు ఎంపికైన రాచూరి వెంకటసాయి ని ప్రత్యేకంగా అభినందిస్తూ...ఇది మన నల్లగొండ జిల్లా కి ఎంతో గర్వకారణం అని తెలియజేస్తూ.... తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు కొరకు చదువు, క్రమశిక్షణ తోపాటు వారి కెరీర్ పై ప్రత్యేకమైన దృష్టి సారించాలని తెలియజేస్తూ, క్రీడాకారుడి తండ్రి రాచూరి గణేష్ ను కూడా అభినందించారు.




# రామోజీ ఫిలిం సిటీలో ఇంటి స్థలాలను వెంటనే ఇవ్వాలి

ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యం పై కేసు నమోదు చేయాలి

రంగారెడ్డి జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి యాదయ్య

ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి17( ప్రజా కలం )

ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఇంటి స్థలాల పట్టాలు ఉన్న లబ్ధిదారులతో కలిసి ధర్నా చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యం పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.2007 సంవత్సరంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007 సంవత్సరంలో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8ఎకరాల 4గుంటల భూమిని నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చారని దీనికి లేఅవుట్ నక్ష ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి లబ్ధిదారులను నమ్మించి కొంతమంది లబ్ధిదారుల నుంచి అప్పుడున్న అధికారులు ఇంటి పట్టాలను కూడా తీసుకున్నారని గత 17 సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో ఈ ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని అందులో భాగంగానే 2022 నవంబర్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసిన సందర్భంగా రామోజీ యాజమాన్యం సర్వే నెంబర్ 189, 203లో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని తమకు కేటాయిస్తే వేరే సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం 25 ఎకరాల అసైన్డ్ భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయడానికి అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లిస్తామని రామోజీ వారు అప్పుడున్న కలెక్టర్ కి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారని కానీ నేటి వరకు అటువంటి ప్రయత్నాలు ఏవి జరగడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు.నిరుపేదలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయల నిధులను ఇవ్వాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తక్షణమే మంగళవారం రామోజీ యాజమాన్యాన్ని పిలిపించి ఆర్డీవో సమక్షంలో లబ్ధిదారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్ నర్సింహా, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, సిపిఎం నాయకులు గూడెం అశోక్, కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, పి.స్వామి, పెర్క యాదయ్య, పంది రఘు, అచ్చన రాములు సిహెచ్ యాదయ్య, పి.దనేశ్వర్ , మస్కు చరణ్, మద్దెల శ్రీకాంత్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# డాన్ బోస్కో పాఠశాలలో సోషల్ మీడియా పట్ల.. అవగాహన.. కార్యక్రమం



ఖమ్మం తల్లాడ ఫిబ్రవరి 17 (ప్రజాక లం న్యూస్ ):

ప్రస్తుత సమాజంలో.. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా.. పట్ల అవగాహన కలిగి ఉండాలని.. స్థానిక డాన్ బోస్కో పాఠశాలలో.. సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ ప్రదీప్ రెడ్డి.. ఆధ్వర్యంలో.. ఫాదర్ సుధాకర్.. విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. సామాజిక మాధ్యమాల్లో ఎన్నో అనవసర విషయాలు.. ఉన్నాయని వాటిపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అత్యంత త్వరగా సమాజానికి చేరుకునే మార్గాలు ఉన్నాయని విద్యార్థులు సోషల్ మీడియా పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.. సోషల్ మీడియాలో ప్రసారమయ్యే చెడుపట్ల అవగాహన అవసరమని తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలని పేర్కొన్నారు.. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

- స్కూల్లో మొక్కలు నాటిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, అభిమానులు



పాలేరు ఫిబ్రవరి 17(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో సోమవారం బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో శ్రేణులతో కలిసి మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి రమేష్, ఎంపీటీసీ కందుల వెంకట నారాయణ, కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్కూల్ పిల్లలకి నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బరులు, పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహానేత కేసీఆర్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం స్కూలు ఆవరణంలో మొక్కలు నాటడం జరిగినది. ఎమ్మెల్యే నుంచి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, తెలంగాణకు రెండుసార్లు సీఎంగా పని చేశారని తెలిపారు. టిఆర్ఎస్ ను స్థాపించి బంగారు తెలంగాణ దిశగా అడుగు వేశారన్నారు. మరెన్నో సంక్షేమ పథకాలు రానున్న రోజులలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అధికార దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.కార్యక్రమంలో మాజీలు సర్పంచ్ రాయబారపు స్వాతి రమేష్, ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ, ఉప సర్పంచ్ తంగేళ్ల ఉమా లక్ష్మణ్, పార్టీ నాయకులు, చట్టు కనకయ్య, రాయబారపు కిషోర్, గంపల రాజేష్, పారాల సత్యనారాయణ, ఈగల పార్టీ శ్రీనివాసరావు, పులిపాటి తిరుపయ్య, కొండ అచ్చయ్య, నందిగామ ఏసుదాస్, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చొరవతో తుర్కగూడెంలో తాగునీటి సమస్యకు పరిష్కారం




పాలేరు ఫిబ్రవరి 17(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న తురకగూడెం గ్రామ ప్రజల నీటి కష్టాలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చొరవతో మండలానికి కూతవేటు దూరంలో ఉన్న తురకగూడెం గ్రామంలో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు కన్నెబోయిన నరేష్ నేతృత్వంలో గ్రామస్తులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు మోటార్లు అవసరమని గమనించిన అధికారులు స్థానిక నాయకులు సహకారంతో మోటార్లు అప్పటికే ఉన్న బోరు పాయింట్లలో మోటార్లు అమర్చి తాగునీరు అందించారు. సకాలంలో స్పందించి గ్రామస్తుల తాగునీటి సమస్య పరిష్కారాన్ని చూపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పీఆర్ ఏఈ నవదంపతులను ఆశీర్వాదించిన కాంగ్రెస్ నాయకులు

పాలేరు ఫిబ్రవరి 17( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గా పనిచేస్తున్న రైయిన్ హార్డ్ బొంకే-ప్రణతి వివాహ మహోత్సవానికి కూసుమంచి మండలం కాంగ్రెస్ నాయకులు హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. కొత్తగూడెం పట్టణంలోని ఓ పంక్షన్ హాల్లో వివాహం జరగ్గా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవదంపతులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య,పోటు లెనిన్, చిలకబత్తిని రామారావు, మంకెన రామకృష్ణ, మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఎలాన్ మస్క్...13వ బిడ్డ
# భారత్ సైంటిస్టు పేరు పెట్టిన కుబేరుడు

ముంబై : ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు సంబంధించి ఏ చిన్న వార్త వచ్చినా సరే అది ఇట్టే వైరల్ అవుతూ ఉంటుంది. ఇక ఆయన మాజీ పర్సనల్ ఇష్యూస్ అయితే ప్రతి ఒక్కరికీ మరింత ఆసక్తిగా ఉంటుంది. ఈ క్రమంలో మస్క్ తన పెళ్లిళ్లు పిల్లలకు సంబంధించిన విషయం మరో సారి వైరల్ అవుతుంది. అపర కుబేరుడు అయినప్పటికీ ఎలాన్ మస్క్ వైవాహిక జీవితంలో చాలా కుదుపులే ఉన్నాయి. మస్క్ ఇప్పటివరకూ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నారు. వాటిలో ఏ ఒక్క పెళ్లి కూడా నిలవలేదు. మ్యారేజ్ చేసుకున్న భార్యలతోనూ ఆయన అధికారికంగా విడిపోయారు.ఎలాన్ మస్క్ గత కొన్ని రోజులుగా తన ప్రాజెక్టులు, పదవులతోనే కాకుండా తన వ్యక్తిగత జీవితం విషయంలో కూడా వార్తల్లో నిలుస్తున్నాడు. ఇటీవల ఎలోన్ మస్క్ 12వ సారి బిడ్డకు తండ్రి అయ్యాడని వార్తలు వచ్చాయి. ఈ వార్తను ఎలోన్ మస్క్ సీక్రెట్ గా ఉంచాలనుకుంటున్నారని గతంలో వార్తలు వచ్చాయి. కానీ తరువాత ఎలోన్ మస్క్ స్వయంగా ఆ బిడ్డ గురించిన సమాచారాన్ని రహస్యంగా ఉంచడం తప్పు అని అన్నారు. దీని గురించి పత్రికా ప్రకటన జారీ చేశారు. ఇప్పుడు ప్రజలు అతని వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలని గూగుల్ ను ఆశ్రయిస్తారు. అసలు మనోడికి ఎంత మంది భార్యలు, ఇంకెంత మంది పిల్లలు ఉన్నారో అని ఆరా తీస్తున్నారు. అసలు ఇప్పటికే 12మంది పిల్లలను కన్న ఎలాన్ మస్క్.. ఇంకెన్ని చోట్ల విత్తనాలు నాటాడని ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నాడు. ఇందుకు కారణం లేకపోలేదు. తాజాగా ఎలాన్ మస్క్‌తో కలిసి తాను ఓ బిడ్డకు జన్మనిచ్చినట్లు రచయిత్రి ఆష్లే సెయింట్ క్లెర్ ఆరోపించారు. ఆ బిడ్డ మస్క్‌కు 13వ సంతానమని ఆమె ప్రకటించారు. తమ చిన్నారి గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని ఆమె వేడుకున్నారు. తన బిడ్డను సురక్షితంగా పెంచేందుకు కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. కాగా దీనిపై ఎలాన్ మస్క్ ఇంకా స్పందించలేదు.

అసలు ఎంతమంది భార్యలు ఉన్నారు?

ఎలోన్ మస్క్ 2000 సంవత్సరం నుండి మహిళలతో సంబంధాలు కలిగి ఉన్నాడు. వారికి అనేకసార్లు విడాకులు ఇచ్చాడు. అతను ఒక మహిళలను రెండు సార్లు పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు రెండుసార్లు విడాకులు ఇచ్చాడు. ఇప్పటివరకు అతనికి నలుగురు భార్యలు ఉన్నారు. వారిలో ముగ్గురికి విడాకులు ఇచ్చాడు. అతను ప్రస్తుతం తన బ్రెయిన్ ఇంప్లాంట్ సంస్థ న్యూరాలింక్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్న శివోన్ జిలిస్‌తో కలిసి ఉంటున్నాడు.

మొదటి భార్య- జస్టిన్ విల్సన్

ఎలోన్ మస్క్ మొదట 2000 సంవత్సరంలో విల్సన్‌ను వివాహం చేసుకున్నాడు. వారికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. మొదట వారికి నెవాడా అనే పాప పుట్టింది కానీ ఆమె 10 వారాలలోనే చనిపోయింది. దీని తరువాత, 2004 లో విల్సన్ కు గ్రిఫిన్, వివియన్ అనే కవల పిల్లలు పుట్టారు. కొన్ని సంవత్సరాల తర్వాత వివియన్ ఒక ట్రాన్స్‌జెండర్ గా మారిపోయినట్లు వార్తలు వచ్చాయి. దీని తరువాత 2006లో ముగ్గురు పిల్లలు పుట్టారు. వారి పేర్లు కై, సాక్సన్, డామియన్. వారు ఎఎఈ ద్వారా జన్మించారు. మస్క్ ఆమెకు 2008 సంవత్సరంలో విడాకులు ఇచ్చాడు.

రెండో భార్య -తలులా రిలే

ఆ సంవత్సరంలో ఎలోన్ మస్క్ తలులా రిలేను వివాహం చేసుకున్నాడు. కానీ, ఆమె 2012 సంవత్సరంలో అతనికి విడాకులు ఇచ్చింది. దీని తరువాత అతను ఆమెనే 2013 లో మళ్ళీ వివాహం చేసుకున్నాడు. 2016 లో మళ్ళీ విడాకులు తీసుకున్నాడు. రిలేతో మస్క్‌కు పిల్లలు లేరు.

మూడవ భార్య - గ్రిమ్స్

తర్వాత ఎలోన్ మస్క్ గ్రిమ్స్‌తో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాడు. ఆమె ద్వారా మస్క్ కు 2020 లో ఒక కుమారుడు జన్మించాడు. ఆ తర్వాత 2021లో, సరోగసీ ద్వారా ఒక కుమార్తె జన్మించింది, ఆమె పేరు ఎక్సా డార్క్ సైడెరెల్. దీని తరువాత మస్క్ 2021 సంవత్సరంలో గ్రిమ్స్ నుండి విడిపోయాడు. కానీ తరువాత వారికి టెక్నో మెకానియస్ అనే మరో బిడ్డ ఉన్నాడని తెలిసింది.

నాల్గవ భార్య - శివోన్ జిలిస్

ఆ తర్వాత 2021లో మస్క్, శివోన్ జిలిస్ లకు స్ట్రైడర్, అజూర్ అనే కవల పిల్లలు పుట్టారు. తాజా కొన్ని నెలల క్రితం 12వ సారి తండ్రి అయ్యాడు. ఈ విధంగా మస్క్ నలుగురు భార్యలతో 12మందిని కన్నారు. ఇది అఫీషియల్ నంబర్ మాత్రమే. ఇంకా అనఫిషియల్ గా ఎంత మంది ఉన్నారో అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు

చంద్రశేఖర్ పేరు

ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ చంద్రశేఖర్ కు విభిన్న రీతిలో ఎలాన్ మస్క్ నివాళులర్పించారు. ఆయన గౌరవార్థం తన కుమారుడికి చంద్రశేఖర్ అని పేరు పెట్టినట్లు ఈ కుబేరుడు వివరించాడు. బ్రిటన్ లో జరుగుతున్న గ్లోబల్ ఎఐ సమ్మిట్ లో ఈ విషయం వెల్లడించారు. నక్షత్రాల నిర్మాణం, పరిణామంపై ప్రొఫెసర్ చంద్రశేఖర్ చేసిన కృషికి గాను 1983లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ఆయనకు నివాళిగా తన కుమారుడిని ప్రేమగా శేఖర్ అని పిలుస్తామని మస్క్ భార్య శివన్ జిలిస్ తెలిపారు. ఆమె కెనడియన్ వెంచర్ క్యాపిటలిస్ట్ కాగా టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తి.

# ఎమ్మెల్సీ పోలింగ్ ఏర్పాట్లపై దృష్టి పెట్టిన అధికారులు

**పివో, ఏపివో లకు శిక్షణ, బ్యాలెట్ ముద్రణ - పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి**

కరీంనగర్ : ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈనెల 27న జరగనున్న కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల, టీచర్స్ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు తగిన ఏర్పాట్లతో పాటు పిఓలు ఏపీవోలకు శిక్షణ ఇస్తున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి కొనసాగుతుంది. ఓవైపు రాజకీయ పార్టీలు ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తే, అధికారులు పోలింగ్ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరో తేలారు. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానానికి 56 మంది టీచర్ల స్థానానికి 15 మంది పోటీ చేస్తున్నారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థులకు సీరియల్ నంబర్స్ కేటాయించి పోలింగ్ కేంద్రాలు పోలింగ్ సంబంధించిన సరంజామాను సమకూర్చుకునే పనిలో అధికారులు బిజీగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మహాశివరాత్రి మరుసటి రోజు ఈనెల 27న జరుగుతుడడంతో అధికారులు ఇప్పటినుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. 27న జరిగే పోలింగ్ కోసం కరీంనగర్ కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వాణీనికేతన్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ధన్గర్వాడి ఉన్నత పాఠశాల, గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబోయే గదులను, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోలను ఆదేశించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేరు ముందు ఆల్ఫోర్స్ అని బ్యాలెట్ పేపర్ లో ముద్రించడం పట్ల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సర్దార్ రవీందర్ సింగ్ అభ్యంతరం తెలిపారు. బ్యాలెట్ లో ఆల్ఫోర్స్ అని రావడంపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందని రవీందర్ సింగ్ కోర్టును ఆశ్రయించి న్యాయం పోరాటం చేస్తానని ప్రకటించారు.

# ఢిల్లీ రైల్వేస్టేషన్ లో ఏం జరిగింది?

న్యూఢిల్లీ : మహా కుంభ మేళా నేపథ్యంలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో విషాదకర ఘటన జరిగింది. శనివారం రాత్రి ప్రయోగ్ రాజ్‌కు వెళ్లే రెండు రైళ్లు ఆలస్యంగా వస్తున్నట్లు ప్రకటన వచ్చింది. అనంతరం స్టేషన్‌లో భారీ రద్దీ నెలకొంది. కొద్దిసేపటికే తొక్కిసలాట దారి తీసింది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ తొక్కిసలాట ఘటనలో దాదాపు 18 మంది మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయపడినట్టు వార్తలు వస్తున్నాయి.ఈ ఘటన వెనుక ప్రత్యక్ష సాక్షుల వెర్షన్ మరోలా ఉంది. ఆదివారం కావడంతో మహా కుంభ మేళాకు వెళ్లేందుకు భారీ సంఖ్యలో భక్తులు న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారన్నది ప్రత్యక్ష సాక్షులు కళ్లతో చూసింది చెప్పారు. భక్తుల రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు.. చేస్తున్నారు కూడా. అర్థరాత్రి నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఇందుకోసం ప్రయాణికులు భారీగా స్టేషన్ కు చేరుకున్నారు.రైలులో సీట్ల కోసం ప్రయాణికులు పడి గాపులు కాశారు. స్టేషన్‌కు వచ్చిన వారిలో చాలా మందికి టిక్కెట్లు లేవు. వారు టికెట్ కొనాలన్నా ప్లాట్ ఫారమ్ మీదకు వెళ్లాల్సిందే. ఉన్న ప్రాంతం నుంచి ఎవరూ బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. సీట్లు ఉండవేమో అన్న భయంతో రైలు ప్లాట్ ఫారమ్ మీదకు రాగానే ఒక్కసారిగా ఎగబడ్డారు. టికెట్ కలెక్టర్ వచ్చినప్పుడు తాము టికెట్ తీసుకుంటామని ఓ మహిళ చెప్పింది. ప్రత్యేక రైలులో సీటు సంపాదించింది, కానీ ఆమె టిక్కెట్ కొనలేదని తెలుస్తోంది.ప్రత్యేక రైళ్లలో చాలా మంది భక్తులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. ప్లాట్‌ఫారమ్ టిక్కెట్లు లేకుండా వచ్చినవాళ్లు కొందరైతే.. టిక్కెట్లు లేకుండానే రైలు ఎక్కడానికి వచ్చినవారు మరికొందరు. రైలు ఎక్కి టిక్కెట్ తీసుకుందామని స్టేషన్ కు వచ్చినవారు మరికొందరు. మరోవైపు టికెట్లతో స్టేషన్ కు వచ్చినవారు ఇంకొందరు. ఇలా అన్ని వర్గాలు ప్రజలు రైలు ఎక్కాలన్నా కంగారుతో ఈ ఘటన జరిగిందని అంటున్నారు.ప్లాట్‌ఫారమ్ 13లో ప్రయాణికులు భారీగా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి తెలిపాడు. 14, 15వ నెంబరు ప్లాట్‌ఫారమ్‌పై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉంది. ఒక్కసారిగా భారీగా ప్రయాణికులు ఆ రైలు వైపు వెళ్లడానికి ప్రయత్నించారు. ఆ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు స్పృహ కోల్పోయారు. ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన రైలు ఆ ఫ్లాట్ ఫారమ్ మీద ఉంది. వేరే ప్లాట్‌ఫారమ్ మీద రైలు ఉందని, మరో రెండు రైళ్లు ఆలస్యమని తెలియడంతో తొక్కిసలాట జరిగింది.ప్రయాణికులను నియంత్రించే పరిస్థితి కూడా అక్కడ లేదన్నది మరికొందరు చెబుతున్నారు. మరోవైపు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై హై లెవల్? కమిటీ దర్యాప్తు చేపట్టినట్టు రైల్వేశాఖ వెల్లడించింది. మరోవైపు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిషి బాధితులు చికిత్స పొందుతున్న ఆసుపత్రుల్ని సందర్శించారు. తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. శుక్రవారం ఒక్కరోజే ప్రయాగ్‌రాజ్‌కు నుంచి 328 రైళ్లల్లో దాదాపు 10.47 లక్షల మంది ప్రయాణించినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**10 లక్షల పరిహారం ప్రకటించిన రైల్వే**

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ తొక్కిసలాట ఘటనలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. దీనికి సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించినట్టు సమాచారం. కేవలం ప్రత్యక్ష సాక్షులు చెప్పిన మాటలే కాకుండా మిగతా కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టారు ఢిల్లీ పోలీసులు. తొలుత స్టేషన్‌లో ఉన్న సీసీ టీవీ కెమెరాల



ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రాణాలు కోల్పోయిన 18 మందిలో 14 మంది మహిళలు ఉన్నారు. తొక్కిసలాట ఘటనలో మృతులు ఎక్కువగా ఢిల్లీ, బీహార్ ప్రాంతానికి చెందినవారు ఎక్కువగా ఉన్నారు. బీహార్ కు చెందినవారు 9 మంది ఉన్నారు. అలాగే ఢిల్లీకి చెందినవారు 8 మంది కాగా, హర్యానా ప్రాంతానికి చెందినవారు ఒకరు ఉన్నారు.మృతుల వివరాలు జాబితాను పోలీసులు బయటపెట్టారు. ఆహాదేవి, పింకి దేవి, షీలా దేవి, వ్యోమ్ పూనమ్ దేవి, లలితా దేవి, సురుచి, కృష్ణ దేవి, విజయ్ మృతులు: నీరజ్, శాంతిదేవి, పూజాకుమార్, పూనమ్, సంగీతామాలిక్, మమతారఝా, రియాసింగ్, బేబీకుమారి, మనోజ్ ఉన్నారు.ఇదిలావుండగా మృతుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం ప్రకటించింది భారతీయ రైల్వే. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి 2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, అదనపు భద్రతా బలగాలను మొహరించినట్టు అధికారులు చెప్పుకొచ్చారు.న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి 10 గంటల సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 14 మంది మహిళలు సహా 18 మంది ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట కారణంగా అనేక మంది మరణించడం, అనేకమంది గాయపడ్డారు. ఇది చాలా బాధాకరమైనదని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు రాసుకొచ్చారు. మరోవైపు ఈ ఘటన రైల్వే వైఫల్యాన్ని, ప్రభుత్వ ఆవేదనను మరోసారి బయటపెట్టిందన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్తున్నందున, స్టేషన్‌లో మెరుగైన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. నిర్వహణ లోపం, నిర్లక్ష్యం వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం, యంత్రాంగం చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రియాక్ట్ అయ్యారు. తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమన్నారు. స్టేషన్ నుండి బయటకు వస్తున్న వీడియోలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని తెలిపారు. మృతుల వ్యవహారంలో మోడీ ప్రభుత్వం నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది అత్యంత సిగ్గుచేటు, ఖండించదగినదిగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఈ ఘటనలో తప్పిపోయిన వారి గుర్తించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూనే, క్షతగాత్రులకు తక్షణ చికిత్స అందించేందుకు ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్నారు.

# వరంగల్ లో కిషన్ రెడ్డి ప్రచారం

వరంగల్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి హీటెక్కింది. ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంది. దీంతో అధికార కాంగ్రెస్- విపక్ష బీజేపీలో కీలక నేతలు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. గ్రాడ్యుయేట్, టీచర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా వరంగల్‌లో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పర్యటించారు. గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారాయన.రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్-బీజేపీలు తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. రోజుకో నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌జోష్‌లో ఉన్నారు. తెలంగాణ జరగనున్న మూడు ఎమ్మెల్సీలను కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు. తెర వెనుక పావులు కదుపుతున్నారు.టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. వేద ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక విషయాలు ప్రస్తావించారాయన. తెలంగాణలో జరగనున్న రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానంలో తమ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు. మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు బీజేపీ వైపు చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌పై వ్యతిరేకత వల్ల సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిందన్నారు. కాంగ్రెస్ పై వ్యతిరేకత వల్ల బీజేపీకి గెలుస్తుందని జోస్యం చెప్పారు.బీఆర్ఎస్‌ను గద్దె దించేందుకు ప్రజలకు పదేళ్లు పట్టిందన్నారు. ప్రతిపక్షం, ప్రశ్నించే గొంతు ఉండకూడదని ఆ పార్టీ ప్రయత్నించి బోర్లా పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులను పార్టీలో చేర్చుకొని శాసన మండలిని నీరు గార్చారని దుయ్యబట్టారు. శాసన మండలిలో మేధావులు, విద్యావంతులు ప్రభుత్వానికి కీలక సూచనలు చేస్తారని గుర్తు చేశారు. అందుకే శాసన మండలిని రాజ్యాంగ నిపుణులు ఏర్పాటు చేశారని వివరించారు. శాసనసభ చేసిన చట్టాలపై మేధావులు మండలిలో సూచనలు, సలహాలు చేసేవారని చెప్పుకొచ్చారు. ప్రజల గుండె చప్పుడు వినిపించే మండలిని తన భజన చేసే సభగా కేసీఆర్ మార్చారని మండిపడ్డారు.పనిలోపనిగా కాంగ్రెస్ సర్కార్‌పై నోరు ఎత్తారు. ప్రభుత్వంపై ఏడాదిలో వ్యతిరేకత మొదలైందన్నారు కిషన్ రెడ్డి. ప్రస్తుతం కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.వ్యతిరేకతను మరల్చేందుకు లేని విషయాలను సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు బీజేపీ అధ్యక్షుడు. మోడీపై, కేంద్రంపై మాట్లాడినంత మాత్రాన వైఫల్యాలను ప్రజలు మార్చిపోరని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై బీజేపీ పోరాటం చేస్తుందని వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను తమవైపు తిప్పుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది బీజేపీ. ఈ క్రమంలో మాటల యుద్ధానికి తెరలేపినట్టు కనిపిస్తోంది. నార్మల్‌గా అయితే అధికార పార్టీ ఎన్నికల్లో ఎడ్జ్ ఉంటుందని కొందరు నేతల మాట. ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి గెలుచుకుని అధికార పార్టీకి తామే ప్రత్యామ్నాయమని చెప్పే ప్రయత్నం చేస్తోంది బీజేపీ. మరి ఓటర్లు ఎటువైపు అన్నది చూడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే.

# రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు : జగ్గారెడ్డి కొత్త భాష్యం

హైదరాబాద్ : ఎమ్మెల్సీ ఎన్నికల వేళ తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వెడెక్కాయి. నేతల మధ్య మాటలు వ్యక్తిగతానికి దారి తీస్తున్నాయి. లేటెస్ట్‌గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్స్ మీద రుసరుసలాడారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. రాహుల్ గాంధీది బ్రహ్మణ కులమని, ఆయనది హిందూ మతమన్నారు. సోనియాగాంధీ క్రిస్తవురాలు అని బండి మాట్లాడారు. హిందూ ధర్మ ప్రకారం భర్త కులమే భార్యకు వర్తిస్తుందని, ఈ చిన్న లాజిక్ ను కేంద్రమంత్రి ఎలా మిస్సయ్యారని ప్రస్తావించారు.ఆదివారం ఉదయం గాంధీభవన్‌లో మీడియా ముందుకొచ్చారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. అసలు గాంధీలపై బండి సంజయ్‌కు తెలిసి మాట్లాడారా? తెలియక మాట్లాడారా? అంటూ ప్రశ్నలు రైజ్ చేశారు. స్వాతంత్ర సంగ్రామం నుంచి వచ్చిన కుటుంబం వారిదని, రాహుల్ గాంధీ అంటే ఓ చరిత్ర అని అన్నారు.రాహుల్‌గాంధీ కుటుంబం బ్రాహ్మణులని అన్నారు జగ్గారెడ్డి. బ్రాహ్మణులు.. హిందువులు కారా? అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారు. బండి సంజయ్ లాంటి వాళ్ళకు అవగాహన కోసం కొన్ని విషయాలు చెప్పారు. మీకేమైనా డౌట్ ఉందా? అంటూ ప్రశ్న లేవనెత్తారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ కులం గురించి మాట్లాడలేదని, సోనియా గాంధీ ఏ మతమని బండి సంజయ్ ప్రస్తావించడాన్ని తప్పుబట్టారు. ఇదే క్రమంలో తన ఫ్యామిలీ గురించి వివరించారు.సోనియా గాంధీ భర్త రాజీవ్ బ్రాహ్మణుడని, హిందూ ధర్మ ప్రకారం సోనియా గాంధీ బ్రాహ్మణ కుటుంబమే అవుతుందన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత. ఈ విషయంలో ఆయన మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్‌కు ఉద్యమ కాలంలో ఆయన పేరుంది. ఫిరోజ్ గాంధీ పేరు కాలక్రమేణా గాంధీగా ప్రజలు మార్చారని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ జంధ్యం వేసుకునే వాళ్లని చెప్పుకొచ్చారు జగ్గారెడ్డి. రాహుల్ గాంధీ పెళ్లి చేసుకుంటే ఆయన కూడా జంధ్యం వేసుకుంటారని వివరించారు. మాజీ కేంద్రమంత్రి మేనకా గాంధీ సిక్కు అని, సంజయ్ గాంధీని పెళ్లి చేసుకున్నాక మేనకా గాంధీగా మార్చుకున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ భర్త ఫిరోజ్ స్వతంత్ర ఉద్యమకారుడని, స్వాతంత్రం కోసం జైలుకు వెళ్ళారని గుర్తు చేశారు. ఫిరోజ్ హిందూ మతంలోకి మారి ఇందిరాను పెళ్లి చేసుకున్నారని తెలియజేశారు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి.

# పాటలనే నమ్ముకున్నాం... పార్టీలు కాదు

హైదరాబాద్ : సింగర్ మంగ్లీ ఎట్టకేలకు స్పందించారు. అరసవెల్లి దేవాలయంను ఇటీవల కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి మంగ్లీ సందర్శించారు. ఈ సంధర్భంగా సోషల్ మీడియాలో తెలుగు దేశం పార్టీకి, చంద్రబాబుకు మద్దతుగా పాటలు పాడేందుకు విముఖత చూపిన మంగ్లీకి ఇన్ని మర్యాదలా అంటూ సోషల్ మీడియా కోడై కూసింది. రోజురోజుకు మంగ్లీ లక్ష్యంగా ట్రోలింగ్స్, విమర్శలు ఎక్కువ కావడంతో అసలు విషయాన్ని మంగ్లీ బయటకు చెప్పేశారు.మంగ్లీ విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు.. అరసవల్లి దేవాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి దర్శనంపై చాలా మంది విమర్శించడం బాధ కలిగించిందన్నారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపి కి చెందిన కొందరు లీడర్లు సంప్రదిస్తే పాటపాడానని, దాని తర్వాత రెండు నియోజకవర్గాల్లో క్యాంపెయిన్ చేసినట్లు మంగ్లీ అంగీకరించారు. ఆ నియోజకవర్గాలలో తనకు వ్యక్తిగతంగా నాయకులు తెలిసినందునే, తాను ప్రచారంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. కానీ ప్రచారంలో పాల్గొన్నా ఎవరినీ ఒక్క మాట కూడా విమర్శించలేదని మంగ్లీ వివరించారుతాను ఎక్కడా కూడ వైసీపీ జెండా మోయలేదని, అలాగే ఏ పార్టీ కండువాను కప్పుకోలేదని మంగ్లీ అన్నారు. అప్పటి పరిస్థితుల్లో ఒక కళాకారిణిగా పాటలు పాడాను, వైఎస్సార్సీపి ఒక్కటే కాదు, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలతో పాటు దాదాపు అన్ని పార్టీల లీడర్లకు పాటలు పాడానన్నారు. కాని అప్పటికే తనపై రాజకీయ పార్టీ ముద్ర పడటంతో మిగతా పార్టీలకు పాటలు పాడే ఛాన్స్ దూరమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలా అవకాశాలు కోల్పోయానని, అవమానాలు కూడా ఎదుర్కొన్నట్లు ఆమె తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో వైసీపీ కి పాటలు పాడాలని పిలుపు వచ్చినా, తాను సున్నితంగా తిరస్కరించినట్లు మంగ్లీ అన్నారు. ఒక కళాకారిణిగా గుర్తించి ఎస్వీబిసి ఛానల్ సలహాదారురాలిగా నియమిస్తున్నట్లు ఛానల్ అధికారులు తనను సంప్రదించారన్నారు. తాను ఆ పదవి స్వీకరించాలా వద్దా అని చాలా రోజులు తర్జన భర్జన పడినట్లు, ఇది రాజకీయ పదవి కాదని, అప్పటికే చాలా మంది కళాకారులు సలహాదారులుగా చేశారని తన శ్రేయోభిలాషులు సూచించారని ఆమె వివరించారు. మా ఇంటి ఇలవేల్పు శ్రీవారి సన్నిధిలో ఎలాంటి అవకాశం వచ్చినా తిరస్కరించరాదనే ఉద్దేశంతో ఆ పదవిని కొనసాగించానే తప్ప ఎక్కడా బహిరంగంగా ఆ పదవి గురించి ప్రకటించుకోలేదన్నారు మంగ్లీ.తాను పాటను నమ్ముకునే వచ్చాను కాని పార్టీలను, పదవులను నమ్ముకొని రాలేదని మంగ్లీ తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడును తాను ఎక్కడా అనని మాటలను, ఆధారాలు లేకుండా వాస్తవాలు తెలీకుండా కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు, టీడీపీకి తాను పాట పాడను అన్న మాట ముమ్మాటికి వాస్తవం కాదని మంగ్లీ ప్రమాణం చేసి చేశారు. మొదట్లో వైసీపీకి పాడిన కారణంగానే, 2019 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎవరూ కూడ సంప్రదించలేదని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన అంతపెద్ద మనిషిని తాను అంతమాట అన్నానని ప్రచారం చేయడం న్యాయమేనా ? 2019 ఎన్నికల్లోని వీడియో క్లిప్పులతో రాజకీయపార్టీలకు ముడిపెట్టి విష ప్రచారం చేయడం సమంజసమా అంటూ ప్రశ్నించారు.ఒక గిరిజన కుటుంబం నుంచి వచ్చిన బలహీనురాలిపై ఇలాంటి వ్యతిరేక ప్రచారం చేయటం చాలా బాధాకరంగా ఉందని, ఎలాంటి రాజకీయ అభిమతాలు కాని, పక్షపాతాలు కాని లేవు, నేను ఏ పార్టీ ప్రచార కార్యకర్తను కానంటూ మంగ్లీ తేల్చి చెప్పారు. అందరు నాయకులపై గౌరవం ఉందని, ప్రతి ఒక్కరూ తనకు ఆదర్శనీయులని, తాను హాజరయ్యే కార్యక్రమాలు కేవలం కళాదృష్టితోనే చూడమని వేడుకుంటున్నట్లు మంగ్లీ ప్రకటన సారాంశం. మరి ఇప్పటికైనా ట్రోలింగ్స్ కి ఎండ్ కార్డు పడేనా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

# సంగారెడ్డిలో దారుణం

మెదక్ : ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కామాంధులు రెచ్చిపోతున్నారు. మహళ ఒంటిరిగా కనిపిస్తేచాలు ఆమెని తమ వశం చేసుకోవాలని భావిస్తారు. అలాంటి వారిలో తమిళనాడుకు చెందిన మాధవన్ ఒకడు. భర్త ముందు ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. సంచలనం రేపిన ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది.దేవుడి మొక్కు తీర్చుకుని కాలి నడకన ఇంటికి తన భర్తతో ప్రయాణం అయ్యింది ఓ మహిళ. నడుస్తూ ఆలసిపోవడంతో మార్గమధ్యలో ఓ చెట్టు కింద భర్తతో కలిసి నిద్రపోతుంది. ఆ వివాహితపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అడ్డుకోబోయిన ఆమె భర్తను కొట్టి దుశ్చర్యకు తెగబడ్డాడు. సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాదిలో శుక్రవారం రాత్రి ఈ దారుణమైన ఘటన జరిగిందిసంగారెడ్డి పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ఓ తండాకు చెందిన దంపతులు సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా మొక్కులు చెల్లించారు. ఈ నెల రెండున తమ స్వగ్రామం నుంచి అనంతపురం జిల్లా నేరడిగొండకు కాలినడకన వెళ్లారు. అక్కడ మొక్కులు చెల్లించిన తర్వాత కాలినడకన ఇంటికి తిరిగి వస్తున్నారు ఆ దంపతులు. సంగారెడ్డి జిల్లా ఫసల్‌వాది గ్రామానికి చేరుకున్నారు. ఫసల్‌వాదిలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో భోజనం చేసి పక్కనేవున్న ఓ చెట్టు కింద నిద్రపోయారు ఆ దంపతులు. నిర్మాణంలో ఉన్న విద్యాపీఠం ఆలయంలో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు తమిళనాడుకు చెందిన 34 ఏళ్ల మాధవన్. ఆమెని ఎలాగైన తన వశం చేసుకోవాలని భావించాడు.అర్ధరాత్రి సమయంలో భర్త కళ్ల ముందే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అడ్డుకోబోయిన భర్తను బండరాయితో గాయపరిచాడు. నిందితుడి నుంచి తప్పించుకున్న మహిళ భర్త 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. వివరాలు సేకరించిన తర్వాత నిందితుడు మాధవన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నేరం అంగీకరించడంతో నిందితుడ్ని న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు నిందితుడికి రిమాండ్ విధించింది.

# రాజకీయంగా, వ్యక్తిగతంగా డ్యామేజ్



## - చేతులారా... చేజేతులారా

విజయవాడ : తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ లో ఉండే మొదటి పేర్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ పేర్లు ఉంటాయి. ఈ ఇద్దరు మాజీ తెలుగుదేశం పార్టీ నేతలు రాజకీయం చేయలేదు. వ్యక్తిగత శత్రుత్వం పెంచుకుంది. రాజకీయాల్లో మాట్లాడకూడని మాటల్ని మాట్లాడారు. చంద్రబాబును, ఎన్టీఆర్ కుటుంబాన్ని ఘోరంగా అవమానించారు. చంద్రబాబును మానసికంగా దెబ్బతీయడానికి వైసీపీ అధినేత పన్నిన వ్యూహం అదని వైసీపీ వర్గాలు చెబుతాయి కానీ టీడీపీకి మాత్రం వారిద్దరూ మోస్ట్ వాటెంట్ టార్గెట్ అయ్యారు. అయితే ఎన్నికల్లో ఇద్దరు భారీ తేడాతో ఓడిపోయి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కనిపించను కూడా కనిపించడం లేదు. తెర వెనుక రాజకీయం చేస్తున్నారు. దీంతో వంశీ దొరికిపోయారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి, కార్లు తగులబెట్టడం వంటివి అప్పట్లో సంచలనం సృష్టించాయి. వల్లభనేని వంశీ దగ్గరుండి ఆ దాడిని మానిటర్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును వైసీపీ హయాంలో నామమాత్రంగా నమోదు చేయడమే కాకుండా టీడీపీ నేత అయిన పట్టాభిపైనే కేసులు పెట్టి జైలుకు పంపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన సీసీ ఫుటేజీ ఆధారంగా కేసులు పెట్టారు. సత్యవర్ధన్ అనే టీడీపీ ఆఫీసులో పని చేసే ఉద్యోగి ఫిర్యాదులో అట్రాసిటీ కేసులు పెట్టారు. ఈ కేసులో వంశీ ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. అయితే అసలు కేసే లేకుండా చేసేందుకు సత్యవర్ధన్ ను ట్రాప్ చేసి.. కోర్టులో నేరుగా వాంగ్మూలం ఇప్పించడంతో టీడీపీని రెచ్చగొట్టినట్లయింది. వెంటనే .. అసలేం జరిగిందో ఆరా తీసి.. పోలీసులు వంశీని అరెస్టు చేసేశారు. మామూలుగా జోక్యం చేసుకోకుండా ఉంటే పోలీసులు తొందరపడేవారు కాదేమో కానీ.. చాన్స్ ఇవ్వడంతో అరెస్టు కావాల్సి వచ్చింది. తర్వాత కొడాలి నాని అనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. వంశీ కంటే ఎక్కువగా కొడాలి నాని పై టీడీపీ క్యాడర్ కు కోపం ఉంది. ఆయనపై గుడివాడలో పలు కేసులు నమోదయ్యాయి. అరెస్టు చేయాలనుకుంటే పెద్ద విషయం కాదు. కానీ కొడాలి నాని ఎక్కడ ఉన్నారో బయటకు తెలియడం లేదు. అరెస్టు విషయంలో కక్ష సాధింపులు అనే మాట రాకుండా ఉండేందుకు ప్రభుత్వం కూడా సరైన సమయం కోసం చూస్తోంది. కొడాలి నాని కూడా తెర వెనుక ఏదైనా రాజకీయాలు చేస్తూంటే.. ఆయనను కూడా పట్టేసుకుని అరెస్టులు చేసే అవకాశాలు ఉన్నాయి. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారకుల్లో వైసీపీ నేతలు కూడా వంశీ, కొడాలి నాని పేరు చెబుతారు. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి వైసీపీపై ప్రజల్లో అసహ్యం పెరిగేలా చేశారని అంటారు. అందుకే వీరి అరెస్టు విషయంపై వైసీపీ క్యాడర్ లో ఎలాంటి స్పందన లేదు. కొంత మంది నేతలు మాత్రం ప్రెస్‌మీట్లలో ఖండించారు. అధినేత జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం ఎలాంటి ఖండన ప్రకటన రాలేదు. అన్యాయం అని ట్వీట్ కూడా చేయలేదు. దీంతో వంశీ విషయంలో జగన్ సపోర్టు ఉండదని భావిస్తున్నారు. పార్టీ పరంగా సపోర్టుగా కొంత మంది నేతలు మాట్లాడుతున్నారు. కానీ అధ్యక్షుడు వెంటనే స్పందించకపోవడం వంశీకి ఇబ్బందే. రేపు కొడాలి నానికి ఇదే పరిస్థితి ఎదురయితే.. వారు రాజకీయంగానే కాదు.. వ్యక్తిగతంగానూ నష్టపోయినట్లే.

**ఆ ఒక్క ఇన్సిడెంటే...** ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరానికి చెందిన వల్లభనేని వంశీ తన స్నేహితుడు కొడాలి నాని ద్వారా ఎన్టీఆర్ కు సన్నిహితుడు అయ్యాడు. ఆయన రికమండేషన్తో 2009లో టీడీపీ నుండి విజయవాడ ఎంపీగా పోటీ చేశాడంటారు. కానీ అప్పటి కాంగ్రెస్ నేత లగడపాటి రాజగోపాల్ చేతిలో ఓడిపోయినా 2014లో గన్నవరం ఎమ్మెల్యే గా గెలిచారు. టీడీపీకి నమ్మకమైన లీడర్ గా పనిచేశారు. అయితే 2019 నాటికి ఆయన్లో మార్పు వచ్చింది. స్నేహితుడు కొడాలి నాని వైసీపీ లోకి వెళ్లడం, ఎన్టీఆర్ టీడీపీ కార్యక్రమాలకు దూరం గా ఉండడంతో వంశీ కూడా పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది. పాదయాత్రలో ఉన్న వైసీపీ ఆఫీనేత జగన్ ను విష్ చేయడం టీడీపీలో సంచలనం సృష్టించింది. అయినప్పటికీ ఆయన 2019 ఎన్నికల్లో టీడీపీ నుండే గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచారు. జగన్ ప్రభావాన్ని తట్టుకుని కూడా టిడిపి నుంచి గెలిచిన అతి కొద్ది మంది ఎమ్మెల్యేలలో ఆయన ఒకరు. అదిగో అప్పటినుంచే ఆయనలో మార్పు వచ్చింది. లోకల్ గా ఉండే టిడిపి నేతలతో గొడవపడడం.. తనకంటూ వర్గాన్ని మైంటైన్ చేయడం ఆయనపై పార్టీలో అనుమానాలను సృష్టించింది. మరోవైపు తనపై వస్తున్న వ్యతిరేక వార్తలకు లోకేష్ అనే అనుమానం వంశీలో మొదలైంది. దానితో జగన్ అభిమానిగా మారి టిడిపికి రాజీనామా లేఖ ఇచ్చి అసెంబ్లీలో వైసీపీకి మద్దతుదారుగా మారిపోయాడు. పోనీ అలా కొనసాగినా టిడిపి నుంచి ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదేమో. కానీ చంద్రబాబుపై విపరీతమైన దుర్భాషలతో విమర్శలు గుప్పించేవారు. ఇది పార్టీ శ్రేణులను షాక్ కు గురి చేసింది. రాజకీయ జన్మనిచ్చిన పార్టీపై ఈ స్థాయిలో అంతకు ముందు ఎవరూ విమర్శలు చేయలేదు. రాజకీయాల్లో పార్టీని విమర్ధించడం...పార్టీలో చేరడం అనేది సహజమే కానీ వదిలి వచ్చిన పార్టీ అధినేతపై ఇంతటి వ్యక్తిగత స్థాయిలో తిట్లు, దుర్భాషలు గుప్పించింది వంశీ, కొడాలి నానినే అని టిడిపి శ్రేణులు ఇప్పటికీ అంటుంటాయి. ఇక ఒకానొక దశలో అప్పటి ప్రతిపక్షనేత, ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిపై వల్లభనేని వంశీ చేసిన ఆరోపణల గురించి నోటితో చెప్పలేని పరిస్థితి. ఏకంగా అసెంబ్లీ వేదిక గా జరిగిన ఆ సంఘటనలో వల్లభనేని వంశీ సహా, కొడాలి నాని, ద్వారం పూడి చంద్రశేఖర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉన్నారని టిడిపి ఆరోపించింది. సుదీర్ఘ రాజకీయ అనుభం ఉన్న చంద్రబాబు కన్నీళ్లు పెట్టుకుని ఏడ్చింది ఆరోజే. అసెంబ్లీని ఉద్దేశించి "ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభ " అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ గంభీరంగా ఉండే చంద్రబాబుని ఆ విధంగా చూసి టిడిపి శ్రేణులే కాకుండా రాష్ట్రం మొత్తంగ్ర్భ్భాంతి చెందింది. అప్పటినుంచి టిడిపి శ్రేణులు కార్యకర్తల దృష్టిలో వల్లభనేని వంశీ ఒక శత్రువుగా మారిపోయారు. ఈలోపు గన్నవరం టిడిపి ఆఫీస్ పై 2023లో జరిగిన దాడిలో వల్లభ నేని వంశీ నిందితుడు గా కేసు ఎదుర్కోవాల్సి వచ్చింది. కానీ అధికార పార్టీ మద్దతు ఉన్న ఎమ్మెల్యే కావడంతో ఆ కేసు పెద్దగా ముందుకదల్లేదు. కానీ ఏకంగా జన్మనిచ్చిన పార్టీ ఆఫీస్ పైన దాడి చేయించిన ఆరోపణలు టిడిపి శ్రేణుల్లో వంశీపై ద్వేషాన్ని మరింత పెంచాయి. తన తల్లిని దూషించిన వంశీని వదిలేది లేదంటూ 2024 ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో వైసీపీ తరఫున గన్నవరం నుండి పోటీ చేసిన వంశీ పరాజయం పాలయ్యారు. దాంతో వెంటనే వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని టిడిపి శ్రేణులు భావించాయి. ఈలోపు కేసు నుంచి తప్పించుకోవడానికి గన్నవరం టిడిపి ఆఫీస్ లో డిటిపి ఆపరేటర్ గా పని చేసిన సత్య వర్ధన్ ను వంశీ కిడ్నాప్ చేశారని కొత్త కేసు దాఖలైంది. 2023 నాటి గన్నవరం టిడిపి ఆఫీస్ ధ్వంసం కేసులో పిటిషన్ వేసింది ఈ సత్య వర్ధన్. ఆ పిటిషన్ వెనక్కు తీసుకోవాలని సత్య వర్ధన్ ను వంశీ కిడ్నాప్ చేసి బెదిరించారని అందుకే అతను ఆ సంఘటనలో తనకు ఏమీ తెలియదని కోర్టు ముందు మాట మార్చాడు అనేది ప్రస్తుతం వంశీ పై దాఖలైన కొత్త కేసు. ఈ కేసులోనే వంశి అరెస్టు కావడంతో గన్నవరంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. తమ పార్టీ అధినేత సతీమణిని అసెంబ్లీ సాక్షిగా దుర్భాషలాడిన మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టు కావడం తమకెంతో ఆనందం అని వాళ్ళు చెప్తున్నారు. గన్నవరం ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు వల్లభనేని వంశీ కి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. పార్టీల పరిధులు దాటి వ్యక్తిగత స్థాయిలో వాళ్ళ మధ్య శత్రుత్వం నెలకొంది. దానితో ప్రత్యేకించి మరీ యార్లగడ్డ వెంకట్రావు అనుచరులు కార్యకర్తలతో కలిపి వంశీ అరెస్టు పట్ల సంబరాలు చేస్తున్నారు. వంశీ అరెస్టుతో టిడిపిలో ఇంతటి పండుగ వాతావరణం నెలకొనడానికి ఆయనపై ఆ పార్టీ శ్రేణుల్లో ఇంతటి కోపం కలగడానికి కేవలం వల్లభనేని వంశీ అడ్డు అదుపు లేని మాట తీరే కారణమని టీడీపీ వర్గీయులు చెబుతున్నారు.

# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది?

విజయవాడ : జగన్ 2.0 వేరుగా ఉంటుంది. మరో 30 ఏళ్లు ఏపీని ఏలుతాం. గతంలో ప్రజల కోసం పనిచేశా. ఇక కార్యకర్తలకు ఏం చేస్తానో చూస్తారని వైఎస్ఆర్‌సీపీ చీఫ్ వైఎస్ జగన్ చెప్పారు. విజయవాడ వైఎస్ఆర్‌సీపీ కార్పోరేటర్లు, నాయకుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారానికి దూరమైన తర్వాత జగన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. పార్టీ క్యాడర్ ను కాపాడుకొనే ఉద్దేశ్యంతోనే జగన్ ఈ వ్యాఖ్యలు చేశారా? విజయసాయిరెడ్డి లాంటి నాయకులు పార్టీని వీడినా నష్టం లేదని చెప్పే ప్రయత్నం చేశారా? కార్యకర్తలను చంద్రబాబు పెడుతున్న ఇబ్బందులను చూశా. భయపడవద్దని భరోసా ఇచ్చారు. తనను 16 నెలల జైల్లో పెట్టారు. బయటకు వచ్చా.. ముఖ్యమంత్రిని కాలేదా? అని ఆయన అన్నారు. మీపై కేసులు పెడితే మూడు నెలలకు బయటకు వస్తారు. మీకు మంచి చేసిన వారిని, చెడు చేసినవాళ్లను గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారీ మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన ధీమాగా చెప్పారు. వైఎస్ఆర్సీపీని 2011 మార్చి 12న వైఎస్ జగన్ ఏర్పాటు చేశారు. 2014 ఎన్నికలకు ముందు ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులు గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. అయితే ఆ ఎన్నికల్లో విభజిత ఆంధ్రప్రదేశ్ లో తమ పార్టీ గెలుస్తోందని అప్పట్లో వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు భావించాయి. కానీ ఆ ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. సైబరాబాద్ పోలీసుల కేసు 2019 ఎన్నికల్లో ఆ పార్టీ అధికారాన్ని దక్కించుకుంది. జగన్ సీఎంగా ఉన్న సమయంలో టీడీపీ, జనసేన శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని అప్పట్లో ఆ పార్టీలు ఆరోపలు చేశాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 50 రోజులకుపైగా జైల్లో ఉన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ అధికారానికి దూరమయ్యారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు,నాయకులపై కేసులు పెడుతున్నారని వైఎస్ఆర్ సీపీ ఆరోపణలు చేస్తోంది. ఈ కేసులతో కొందరు కోర్టులు, జైళ్ల చుట్టూ తిరుగుతున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగాలంటే 2029 వరకు వెయిట్ చేయాలి. అప్పటివరకు పార్టీ క్యాడర్ ను కాపాడుకోనేందుకు జగన్ ఈ వ్యాఖ్యలు చేశారని సీనియర్ జర్నలిస్ట్ చెవుల కృష్ణాంజనేయులు అన్నారు. 2019 -2024 మధ్య ఐదేళ్లు మినహా 2011నుంచి ఆ పార్టీ అధికారానికి దూరంగానే ఉంది. విపక్షంలో ఉన్న సమయంలో పార్టీని కాపాడుకోవడం కష్టం. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు అలా మాట్లాడి ఉంటారని ఆయన చెప్పారు. వైసీపీ కార్యకర్తలకు పెద్దపీట చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత కేసులను తవ్వుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడుల కేసులు, చంద్రబాబు ఇంటిపై దాడి కేసుల విచారణలో వేగం పెరిగింది. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అప్పట్లో టీడీపీ ఆరోపణలు చేసింది. మరో వైపు సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్ లను లక్ష్యంగా చేసుకొని పెట్టిన పోస్టులపై చంద్రబాబు సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ పోస్టులు పెట్టిన వారిపై వరుసగా కేసులు నమోదౌతున్నాయి. ఈ కేసుల్లో కొందరు అరెస్టయ్యారు. మరికొందరు పోలీసుల విచారణను ఎదుర్కొంటున్నారు. అధికారంలో ఉన్న సమయంలో కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ ఒప్పుకున్నారు. ప్రజల గురించే పట్టించుకొన్నా.. ఇక నుంచి కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొత్త జగన్ ను చూడబోతారా? అధికారానికి దూరమైన తర్వాత జగన్ కు అత్యంత సన్నిహితంగా ఉన్న నాయకులు ఆ పార్టీని వీడారు. ఆయనతో పాటు కేసుల్లో ఉన్న వారు కూడా పార్టీని వీడారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ,



విజయసాయిరెడ్డి, ఉదయభాను వంటి నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి పార్టీ ఆవిర్భావంతో జగన్ తో ఉన్నారు. మంత్రి పదవిని వదులుకొని అప్పట్లో ఆయన జగన్ వెంట నడిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఆయన జగన్ తో కూడా కొనసాగించారు. విజయసాయి రెడ్డి, మోపిదేవి వెంకటరమణలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నమోదైన కేసుల్లో జైలుకు వెళ్లారు. అలాంటి ఈ ఇద్దరు కూడా జగన్ బైబై చెప్పారు. ఈ పరిణామాలు పార్టీ పరిస్థితికి అద్దం పడుతున్నాయనే చర్చ ప్రారంభమైంది. దీంతో పార్టీని బలోపేతం చేసే దిశగా జగన్ కార్యాచరణను ప్రారంభించాలని భావిస్తున్నారని చెబుతున్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి కాపాడేది కార్యకర్తలు. అందుకే కార్యకర్తలను కాపాడుకుంటామని ఆయన భరోసా ఇస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పార్టీ కార్యకర్తలకు మంచి చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడితే తమకు మంచి జరుగుతోందనే భావన కార్యకర్తల్లో ఉంటుంది. ఇక నుంచి జగన్ 2.0 చూస్తారని మాజీ సీఎం కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మరో వైపు తన ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలపై ఫోకస్ పెట్టి అభివృద్ధి పనుల గురించి పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకొనే ప్రయత్నం చేసుకొంటానని తన మాటల ద్వారా జగన్ సంకేతాలు ఇచ్చారా అనే చర్చ సాగుతోంది. టీడీపీ రియాక్షన్ ఏంటి? జగన్ వ్యాఖ్యలపై టీడీపీ మండిపడింది. జగన్ పాలనతో 151 నుంచి 11 స్థానాలకు ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని సైకిల్ పార్టీ విమర్శించింది. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలే బాగుపడ్డారని ఆ పార్టీ ఆరోపించింది. జగన్ వ్యాఖ్యలను చూస్తే ఆయన ఇంకా భ్రమల్లోనే ఉన్నారని అర్థమౌతోందని ఆ పార్టీ కౌంటరిచ్చింది. భవిష్యత్తు కార్యాచరణ గురించి పార్టీ కార్యకర్తలకు జగన్ దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో పార్టీకి మంచి రోజులు వస్తాయనే నమ్మకం కలిగించే ప్రయత్నం చేశారు. ఐదేళ్ల తమ పాలనలో పొరపాట్లను సరిదిద్దుకొని రానున్న రోజుల్లో ప్రజల వద్దకు ఎలాంటి అంశాలతో ముందుకు వెళ్లాలనే దానిపై ఫ్యాన్ పార్టీ స్ట్రాటజీని రెడీ చేసుకుంటుంది. ఇది ఏ మేరకు ఫలితాన్ని ఇస్తోందో వెయిట్ అండ్ సీ..

# మరో కొత్త మోసానికి తెర

తిరుమల : తిరుమల శ్రీవారి సేవకు సంబంధించిన టోకెన్లలో మోసం వెలుగు చూసింది. కృష్ణారావు అనే వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన 14 మంది భక్తులను మోసం చేశారు. ఒక్కొక్కరి నుంచి 800 రూపాయలు చొప్పున వసూలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన కొంతమంది తిరుమల శ్రీవారికి సేవ చేయాలని అనుకున్నారు. శ్రీవారి సేవ కోసం టికెట్లు బుక్ చేసుకునే ప్రయత్నం చేయగా.. బుక్ కాలేదు. దీంతో కృష్ణారావు అనే వ్యక్తిని ఆశ్రయించారు. అయితే తిరుమలకు వచ్చిన తర్వాత కానీ వారికి అసలు నిజం బోధపడలేదు. తిరుమలకు వచ్చిన తర్వాత శ్రీవారి సేవ ఉచితమని వారికి తెలిసింది. దీంతో శ్రీవారి సేవ కోసం తమ వద్ద నుంచి కృష్ణారావు అనే వ్యక్తి రూ.800 చొప్పున వసూలు చేశారంటూ టీటీడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో టీటీడీ విజిలెన్స్ అధికారులు ఈ విషయాన్ని పోలీసులకు చేరవేశారు. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుతో కృష్ణారావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణారావు శ్రీవారి సేవ టోకెన్లు, ఇతర దర్శన టికెట్లు కూడా భక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో నలుగురు అరెస్టైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోంది. అందులో భాగంగానే నలుగురు నిందితులను అరెస్ట్ చేసింది. వీరికి తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కేసులో భోలేబాబా డెయిరీ మాజీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, ఏఆర్ డెయిరీ ఎండీ రాజశేఖరన్, శ్రీవైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాను సిట్ అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా.. కోర్టు ఐదురోజులు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ నలుగురు నిందితులకు రుయా ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం తిరుపతిలోని సిట్ కార్యాలయానికి తరలించారు. కస్టడీ సమయంలో సిట్ అధికారుల బృందం వీరిని విచారించనుంది. పలు అంశాలపై వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయనుంది. ఫిబ్రవరి 18వ తేదీతో నలుగురి కస్టడీ ముగియనుంది. మరోవైపు తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారం అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. ఈ బృందంలో సీబీఐ అధికారులు, రాష్ట్ర పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారి సభ్యులుగా ఉన్నారు.

# విశాఖపట్టణంలో మెట్రో పనులు ఆరంభం

విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టుపై ఫుల్ ఫోకస్ పెట్టింది. విజయవాడలో మెట్రో కోసం భూసేకరణ కోసం కసరత్తు చేస్తున్నారు. విశాఖపట్నంలో కూడా డబుల్ డెక్కర్ తరహాలో ప్రభుత్వం భూసేకరణకు అడుగులు వేస్తోంది. విశాఖపట్నం మెట్రో రైలు మొదటి దశలో మూడు కారిడార్లలోని 46.23 కిలోమీటర్లలో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం 99.75 ఎకరాల భూమి అవసరమని మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతిపాదించి కలెక్టరేట్‌కు వివరాలను పంపించారు. మొదటి దశ ప్రాజెక్టులో భాగంగా స్టీల్‌ప్లాంట్-కొమ్మాది (34.40 కిమీ.. 29 స్టేషన్లు), తాటిచెట్లపాలెం-చినవాల్తేరు ( 6.75 కిమీ.. 7 స్టేషన్లు), గురుద్వారా-పాత పోస్టాఫీసు (5.08 కిమీ.. ఆరు స్టేషన్లు) మార్గాల్లో మెట్రో రైలు పట్టాలెక్కనుంది. ఈ మార్గాల్లో ఎక్కడ భూమి అవసరమో విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి సమాచారం వచ్చింది. దీంతో భూములను గుర్తించేందుకు సర్వే చేయనున్నారు. ఈ భూసేకరణ కోసం డిప్యూటీ కలెక్టరు ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్లతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. త్వరలోనే ఈ బృందం సర్వే ప్రారంభించనున్నారు. విశాఖపట్నం మెట్రో రైలు కోసం మొత్తం భూసేకరణలో ప్రభుత్వ భూమి ఉండేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. మెట్రో స్టేషన్లు నిర్మించే ప్రాంతంలో మాత్రం ప్రైవేట్ స్థలం అవసరం.. అక్కడ ప్రైవేట్ స్థలాన్ని సేకరించనున్నారు. విశాఖ రూరల్, గాజువాక, మహారాణిపేట, సీతమ్మధార మండలాల పరిధిలో 42 మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.. ఈ మండలాల పరిధిలో ప్రైవేటు స్థలం అవసరమవుతుంది అంటున్నారు. మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి వచ్చిన వివరాల మేరకు భూమిని సేకరిస్తా మంటున్నారు అధికారులు. ఇదిలా ఉంటే తొలి దశలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన47.75 ఎకరాలు, పోర్టుకు చెందిన 36 ఎకరాలు, రైల్వే భూమి నాలుగు ఎకరాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి మూడు ఎకరాలు, ప్రైవేటు భూమి తొమ్మిది ఎకరాలు భూమి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తం మీద విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ముందడుగు పడింది.

# కాకినాడలో మట్టి మాఫియా

కాకినాడ : కాకినాడ జిల్లా అన్నవరంలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. సమాధులను కూడా వదలకుండా తవ్వుకెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి పూట స్మశానంపై పడి కళేబరాలతో సహా తవ్వుకెళ్లిపోతున్నారు. తవ్వుకెళ్లిన మట్టిని కళేబరాలతో సహా కొత్త ఇంటి నిర్మాణానికి పునాదుల్లో వాడుతున్నారు. స్మశానాల్లో తమవారి సమాధులు మాయం అవుతుండటంతో ముస్లిం పెద్దలు పోలీసులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు మట్టి తవ్వకానికి వినియోగిస్తున్న ప్రోక్లయిన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కాకినాడ జిల్లాలో మట్టిమాఫియా ఏకంగా స్మశానంలో సమాధులను సైతం తవ్వి మట్టిని తరలించుకుపోతున్నారు. సమాధుల్లోని కళేబరాలను కూడా వదిలిపెట్టకుండా తవ్వుకెళు న్నారు. కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మట్టి మాఫియా ముస్లిం స్మశాన భూములను సమాధులు తో పాటు తవ్వుకెళ్ళిపోయింది. మట్టితో పాటు కళేబరాలను కూడా తవ్వుకెళ్లడంతో ఆ ఎముకలు నూతన భవన నిర్మాణ పునాదుల్లో దర్శనమిస్తున్నాయి. ఇటీవల కాలంలో మృతి చెందిన వ్యక్తుల సమాధులకు సంబంధించి కళేబరాలు మాయం కావడం కలకలం రేపింది. దీంతోముస్లిం సోదరులు సోదాలు నిర్వహించి ఒక మృతదేహానికి సంబంధించిన కళేబరాన్ని పట్టుకున్నారు. దాన్ని పోలీసులు సమక్షంలో మసీదులో భద్రపరిచారు. ముస్లిం పెద్దల ఫిర్యాదులతో కదిలిన అన్నవరం పోలీసులు ముస్లిం స్మశాన భూముల్లో మట్టిని తవ్వి అన్నవరం పరిసర గ్రామాల్లో నూతన భవన నిర్మాణ పునాదులకు వినియోగించినట్లు గుర్తించారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మట్టి తవ్వకాలకు ఉపయోగించిన ప్రోక్లయిన్ ను స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి అయితే చాలు ఈ మట్టి మాఫియా ఇష్టానుసారం మట్టి తవ్వుకెళ్తూ స్థానికులను భయాభ్రాంతులకు గురి చేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. 76/1 సర్వే నెంబరు ముస్లిం స్మశాన వాటిక భూముల్లో సమాధులతో పాటు మట్టి మాఫియా పూర్తిగా తవ్వుకెళ్లిపోయింది. కాగా ఇప్పటికే మట్టి మాఫియాగా మారి తవ్వకాలు జరిపిన వ్యక్తుల పేర్లతో సహా ముస్లిం కుల పెద్దలు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల వివరాలపై ఆరా తీస్తున్నారు.

# బడ్జెట్ కు వ్యతిరేకంగా వామపక్షాల నిరసన

హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్ బడా వ్యాపారులకు అనుకూలంగా ఉంది తప్ప...సామాన్య ప్రజలకు దీనివల్ల ఒరిగిందేమీ లేదని వామపక్ష పార్టీలు ఆరోపించాయి. దీన్ని నిరసిస్తూ ఈనెల18, 19 తేదీల్లో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నాయి. నరేంద్రమోడీనాయకత్వంలోని కేంద్రప్రభుత్వం .. పేదలు, మధ్యతరగతి ప్రజలకు కల్పించాల్సిన మౌలికవసతుల్లో కోతలు విధించి...సంపన్నులకు రాయితీలు ప్రకటించిందని వామపక్ష పార్టీలు ఆరోపించాయి. బడ్జెట్లో సామాన్యులకు తీరం ద్రోహం జరిగిందని విమర్శించాయి. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పాయి. ఈ బడ్జెట్‌కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించి ప్రజల మద్దతు కూడగడతామని ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ అఖిలభారత వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ఈనెల 18,19 తేదీల్లో తెలంగాణ( రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. దేశంలోని శతకోటీశ్వరులపై 4శాతం అదనంగా పన్ను పెంచడంతోపాటు, కార్పొరేట్ పన్ను సైతం పెంచాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు కల్పించాలని కోరాయి. బీమా రంగంలో వందశాతం విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మానుకోవాలని హితవు పలికాయి. అలాగే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు దోచిపెట్టడం సరికాదని విమర్శించాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పనులు లేక పస్తులుంటున్నారని ఈ నేపథ్యంలో గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రెట్టింపు నిధులు పెంచాలని కోరాయి. ఉపాధిహామీ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాలకే అమలు చేస్తున్నారని....పట్టణాల్లోనూ చాలామంది పేదలు దుర్భర జీవితం గడుపుతున్నారని వారికి కూడా ఉపాధిహామీ పథకం వర్తింప జేయాలని వామపక్ష నేతలు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎంతో కీలకమైన ఆరోగ్య,విద్యారంగానికి జీడీసీలో 3శాతం కేటాయింపులు చేయాలని కోరారు. ప్రజాపంపిణీ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంపుతోపాటు, ఎస్సీ-ఎస్టీరంగాలకు,మహిళా శిశు సంక్షేమ రంగాలకు కేటాయింపులు భారీగా పెంచాలని నేతలు కోరారు. స్కీమ్ వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటా పెంచడంతోపాటు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇస్తున నిధుల వాటాను సైతం పెంచాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి.

# గుంటూరులో కొత్త వైరస్

గుంటూరు : ఏపీ గుంటూరులో కొత్త వైరస్ విజృంభిస్తోంది. జీజీహెచ్‌లో 'గులియన్ బారి సింద్రోమ్ బాధితులు పెరుగుతున్నారు. ఈ ఉదయం ఒకరికి సోకినట్లు వెల్లడించిన వైద్యులు మధ్యాహ్నం వరకు మరో 6 కేసులు నమోదైనట్లు తెలిపారు. మొత్తం 7గురు జీబీఎస్ వ్యాధి బారినపడ్డట్లు వెల్లడించారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా ఒకరు వెంటిలేటర్‌పై, మరొకరు ఐసియులో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. సాధారణ వార్డులో చికిత్స పొందిన ఐదుగురు బాధితుల్లో చికిత్స అనంతరం ఇద్దరినీ డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే జీజీహెచ్‌కు వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిష్ణబాబు బాధితులు సంఖ్య పెరగటంతో అధికారులు, వైద్య బృందాన్ని అప్రమత్తం చేశారు. ఈ మేరకు న్యూరాలజీ వార్డును పరిశీలించిన క్రిష్ణబాబు ప్రభుత్వ సంసిద్ధత, జీజీహెచ్‌లో చేసిన ఏర్పాట్లపై సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఇది కొత్త వ్యాధి కాదు. లక్ష కేసుల్లో ఒకటి రెండు కేసులు నమోదవుతాయి. పుణేలో అధిక కేసులు నమోదయ్యాయి. సాధారణంగా వచ్చే ఇన్ఫెక్షన్ వల్ల కాకుండా ఇతర కారణాలు ఏమైనా ఉందా అన్న కోణంలో పరిశీలిస్తున్నాం. ప్రతి నెలా పది పదికొండు కేసులు రావటం సాధారణమే. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. శానిటేషన్ మెయింటైన్ చేసుకోవాలి. తప్పుగా ప్రచారం చేయవద్దు. అసాధారణ పరిస్థితి ఏమీ లేదు. ఇమ్యూనో గ్లోబిన్ ఇన్ జంక్షన్స్ అందుబాటులో ఉంచుతున్నాం. ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరే వారి వివరాలు సేకరిస్తున్నామని అన్నారు.



## శ్రీ నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలోని స్పటిక లింగము ప్రతిష్ఠపన మహోత్సవం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలోని స్పటిక లింగము ప్రతిష్ఠపన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కోలన్ వీరందర్ రెడ్డిలు పాల్గొన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరధిలోని శ్రీ హెూమ్స్ కాలనీ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ నాగమల్లేశ్వర స్వామి దేవాలయంలోని స్పటిక లింగము ప్రతిష్ఠపన మహోత్సవంలో వారు పాల్గొని మాట్లాడుతూ... భగవంతుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనసారా కోరుకున్నట్టు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున్, ప్రవీణ్(లడ్డు) శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మరియు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాడాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలని కోరారు.

## తాజ్పూర్ లో ఘనంగా తెలంగాణ సాధకులు కెసిఆర్ జన్మదిన వేడుకలు

### డా.ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల, పండ్ల పంపిణీ.

యాదాద్రి భువనగిరి: ఫిబ్రవరి 17 ( ప్రజా కలం ప్రతినిధి )

బి ఆర్ ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాజ్పూర్ గ్రామ ఆపద్బాంధవుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులతో పాటు పండ్ల పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నందుకు ధన్యవాదములు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష వరిగంటి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు మాజీ వార్డు గంజి సందీప్ రాంపల్లి అరుణ్ సోమన నగేష్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ కే యాకు హైమద్ కోట గోవర్ధన్ షరీఫ్ రాంపల్లి రమాదేవి రేఖల నరసింహ పండుగ సందీప్ గుల్లని కొండల్ వరిగంటి నాగరాజు దేవనూరి బాలయ్య కోట వెంకటేష్ బీట్కూరి గొల్లని సురేష్ రాములు బీట్కూరి బిక్షపతి బొమ్మరపు రాములు బొమ్మరపు నవీన్ వరిగంటి విట్టల్ సంగరాజు కొండల్ రాంపల్లి బాల నరసింహ రాంపల్లి సుధాకర్ సోమన బాలయ్య ఎస్.కె అన్వర్ కోట రాములు సోమన మహేష్ ఎడ్ల వెంకటేష్ పల్లెపాటి సాయికుమార్ పల్లెపాటి స్వామి పండుగ నిఖిల్ ఎస్.కె అమర్ ఎస్.కె మహబూబ్ బొమ్మరపు సత్తయ్య బీట్కురి లోకేష్ బొమ్మరపు మనోజ్ ధనంజయ శరన్ మనోజ్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## ఆపదలో ఉన్న నిరుపేద దళిత కుటుంబానికి ఆపన్నహస్తం



గజ్వేల్:17 ఫిబ్రవరి
( ప్రజా కలం ప్రతినిధి )

కెసిఆర్ జన్మదినం సందర్భంగా తండ్రిని కోల్పోయిన చిన్నారులకు 72 వేల రూపాయల పోస్టల్ డిపాజిట్లని అందించిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మాదాసు శ్రీనివాస్.గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు బండారి రవీందర్ గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు.రవీందర్ కు భార్య అనిత 6సంవత్సరాల లోపు ముగ్గురు కుమార్తెలు స్నేహిత ,6 లౌక్యశ్రీ,4 రిశిక, 2 ఉన్నారు. రెండు నెలల క్రితం రవీందర్ తండ్రి మల్లయ్య సైతం మరణించడంతో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది. దీనావస్థలో ఉన్న ఈ కుటుంబానికి తెలంగాణ సాధకుడు కారణజన్ముడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుజన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు సామజిక సేవా కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు ఒక్కొక్కరికి 24వేల రూపాయల చొప్పున పోస్టల్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను చిన్నారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక త్యాగలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు ఉండకూడదని, వ్యవసాయాన్ని పండగగా మార్చాలని పదేళ్ళు కెసిఆర్ గారు తీవ్రంగా కృషి చేసి రైతుకు అండగా నిలిచాడని, కానీ నేటి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఈ సంవత్సర కాలంలో గణనీయంగా రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అవుతుందని రాబోయే రోజుల్లో తిరిగి మళ్ళీ కెసిఆర్ నిర్లక్ష్యానికి గురవుతున్న అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపే విధంగా ఆయనకు భగవంతుడు అన్ని రకాల శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు.కెసిఆర్ జన్మదినం సందర్భంగా పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి సహృదయంతో ఆదుకున్న కెసిఆర్ కి, మాదాసు శ్రీనివాస్ కి రవీందర్ భార్య అనిత, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ ఛైర్మన్ జాక్కి యుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, సినియర్ నాయకులు, ఊడేం కృష్ణా రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణా గౌడ్, మద్ది రాజిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు స్వామి, రమేష్ గౌడ్, రఘుపతి రెడ్డి, విష్ణు రెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ కో అప్షన్లు, పాక్స్ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఎర్రవల్లిలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా సుదర్శన యాగం, ఆయుష్మ హెూమం

### -దత్తత గ్రామంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు
### -ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



గజ్వేల్ నియోజకవర్గం:17 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర ప్రదాత, ఉద్యమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసినటువంటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామంలోనీ పోచమ్మ దేవాలయం వద్ద సుదర్శన యాగం, ఆయుష్మ హెూమం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆయుష్మ హెూమానికి ముఖ్యఅతిథిగా కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. ఈ ఆయుష్మ హెూమంలో జగదేవపూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి భాగ్య బాలరాజు దంపతులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కవిత రామ్మోహన్ రెడ్డి, నాచారం మాజీ డైరెక్టర్ లతా చంద్రారెడ్డి,వనజ కిష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ దంపతులు యాగంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి,పెద్ద ఎత్తున కార్యకర్తలతో,డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఈ ఆయుష్మ హెూమం జరిపించడం జరుగుతుందని అన్నారు.కొట్లాడి సాధించిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా నియమితులై చరిత్రలో చెరగని ముద్ర వేసింది, దేశంలో ప్రపంచంలో తెలంగాణ అభివృద్ధినీ చాటి చూపింది కేసీఆర్ అని అన్నారు.

సాధారణ ఎర్రవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని బంగారు ఎర్రవల్లిగా మార్చిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు.తన జీవితకాలమంతా తెలంగాణ కోసం అంకితం చేసి 70 ఏళ్ల వయసులో కూడా తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. గ్రామంలోని యువత,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ సంఘం మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గీసు మల్లేశం,గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు చింతకాయల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ కనకయ్య,ప్రభాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి ఆంజనేయులు, శేఖర్, నవీన్ తదితర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశంలో విద్యారంగం ప్రమాదంలో ఉంది.

### విద్యను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం కాస్తున్నారు:నాగరాజు

ప్రజాకలం/ మేడ్చల్ జిల్లా (ప్రతినిధి)

ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 7వ మహాసభల సందర్భంగా విద్యార్థి ప్రదర్శన ప్రగతి నగర్ బతుకమ్మ గట్ నుండి సుందరయ్య భవన వరకు 250 మందితో ప్రదర్శన నిర్వహించారు. సోమవారం, మంగళవారం జరిగే జిల్లా 7వ మహాసభలో గత కార్యక్రమాలు సమీక్షించుకుని, విద్య రంగ సమస్యలపై భవిష్యత్తు కార్యక్రమాలు చర్చించడం జరుగుతుంది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజు మాట్లాడుతూ...దేశంలో విద్యారంగం ప్రమాదంలో ఉందని విద్యారంగానికి బడ్జెట్ కేటాయించకుండా గాలికి వదిలేసారని ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగం అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యారంగంలో మతోన్మాదాన్ని తీసుకురావాలని నిర్ణయాన్ని తిప్పికొడతామన్నారు. పాఠ్యపుస్తకాల్లో శాస్త్రీయమైన విద్య కోసం ప్రయత్నించకుండా మతోన్మాద విద్య కోసం ప్రయత్నిస్తున్న దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి అనుకూనంత అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసింది, ప్రజా ప్రభుత్వం అనుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడమే మానేసిందన్నారు. ఏచూరి లాంటి మేధావులు ఎందరో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటంతో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటం చేసిన నాయకులను ఆదర్శంగా తీసుకొని పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులతో అన్నారు.




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి వైపు అడుగులు వేస్తేనే సరే సరే లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ గా దేశ, రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు. ఎస్ఎఫ్ఐ నినాదం చదువుతో పోరాడు చదువుకై పోరాడు... అనే నినాదంతో దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపైన పోరాడుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలను పట్టించుకోవట్లేరని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా పేద బడుగు బలహీన విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేసే దాంట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని డిమాండ్ చేశారు. డబ్బులు నుంచి ఒక విద్య, డబ్బులు లేని పేదవాడికి ఒక విద్య వ్యత్యాసంతో విద్య నిర్వహణ జరుగుతుందని ఖండించారు. భారతదేశంలో ఉన్న పేద బడుగు బలహీన విద్యార్థులకు సమానమైన విద్య అందించేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం ఆపదని అన్నారు.

శాస్త్రీయమైన విద్య, పేద బడుగు బలహీన విద్యార్థులకు అందరికీ విద్య అందించేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు.ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, జిల్లాలో మండలానికి ఒక జూనియర్ కళాశాలలు, మేడ్చల్ నియోజవర్గానికి డిగ్రీ కళాశాల, సిట్టు వైస్ గా నడుస్తున్న జూనియర్ డిగ్రీ కళాశాలను పూర్తిస్థాయిలో నడపాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లాలో గుర్తింపు లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అనేకం నడుస్తూ ఉన్నప్పటికీ విద్య అధికారులు పట్టించుకోవట్లేదని హెచ్చరించారు. జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్కు విద్యాసంస్థలకు ప్రోత్సహిస్తున్నట్టు ప్రభుత్వ విద్యారంగానికి ప్రోత్సహించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలుగు యూనివర్సిటీ, జెఎన్టియు యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పర్మినెంట్ విసీలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల ఖాళీగా ఉన్న టీచర్,లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీన విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ అవినాష్, అరుణ్, వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, సుబ్బు, మహేశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు నందీశ్వర్, వాసు, అజయ్, కీర్తన, కృష్ణవేణి, శివ, శ్రీకాంత్, పల్లవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా విద్య రవికుమార్ నేత...

## - ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గ సభ్యులు




ఎల్లారెడ్డి ఫిబ్రవరి 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు విద్య రవికుమార్ నేత, కార్యవర్గ సభ్యులు సోమవారం పట్టణంలోని వీకేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిగాధ లక్ష్మీ నరసింహులు నేత హాజరై మాట్లాడారు. పద్మశాలీ కులస్తుల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పద్మశాలి సంఘం ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులుగా విద్య రవికుమార్ నేత, ప్రధాన కార్యదర్శిగా పద్మ కాశీరాం నేత, కోశాధికారిగా గూడ రామకృష్ణ నేత, ఉపాధ్యక్షులుగా షేర్ల సోమేశ్వర్ నేత తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల సమస్యల పరిష్కారం కోసం కుల పెద్దల అందరి సహాయ సహకారాలతో నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన విద్యా రవికుమార్ నేతను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమీకృత రెసిడెన్సియల్ కోసం స్థల పరిశీలన



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి17:

అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం మెండోరా మండలం పోచంపాడ్ లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చెందిన స్థలాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా పాలనాధికారి,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. 25 ఎకరాల స్థలం అవసరం ఉన్నందున, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని మెండోరా తహసీల్దార్ సి. సంతోష్ రెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్.ఐ వేణుగోపాల్, సర్వేయర్ మమత,సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి: డీఎంహెచ్ఓ రాజశ్రీ



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 17:

ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని డిఎంహెచ్ఓ రాజశ్రీ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాక్సిన్ల నిల్వ, మందుల నిల్వలను వెరిఫికేషన్ చేస్తున్నామన్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సరి చేయిస్తున్నామన్నారు.కంటి వెలుగు శిబిరం పరిశీలన..పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జిల్లా కంటి వైద్య నిపుణులు డాక్టర్ భుజంగారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని డీఎంహెచ్ఓ రాజశ్రీ సోమవారం పరిశీలించారు. కంటి పరీక్షలకు మోర్తాడు, పోచంపాడు నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు వచ్చి కంటి పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ ,ఆస్పత్రి సూపరిడెంట్ రవికుమార్, వైద్యులు ఏలేటి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి17:

మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మోర్తాడ్ ఎస్సై విక్రం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మధ్యానం అందజా 12.40 గంటల సమయంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్, మహమ్మద్ సుమెర్ గార్లు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ నెంబర్ TS21A2004 గల దానిపై మహమ్మద్ సోహెల్ యొక్క పాత ఇంటి నుండి కొత్త ఇంటికి వెళుతుండ,మార్గ మధ్యలో తిమ్మాపూర్ లోని జ్ఞానోదయ స్కూల్ దగ్గర ఉన్నటువంటి ఇనుప స్తంబమునకు అజగ్రతగా నడిపి టక్కరివ్వగా వారికి బలమైయన గాయాలయి వారిద్దరు చనిపోయారు అని సోహెల్ భార్య మహమ్మద్ రజియా ఇచ్చిన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంబించనైనది అని మోర్తాడ్ ఎస్ఐ బి.విక్రమ్ తెలుపినారు.



## మల్లన్న ఆలయ ద్వారాన్ని ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్

సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి)

మండల పరిధిలోని మాచిన్ పల్లి గ్రామంలో మల్లికార్జున దేవాలయానికి అడప స్వామి, అడప రమేష్, అడప యాదగిరిలు కలసి పది లక్షల రూపాయలతో ద్వారాన్ని నిర్మించారు. ఈ ద్వారాన్ని సోమవారం రోజున మల్లికార్జున స్వామి జాతరతో పాటు, కేసీఆర్ జన్మదిన సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను, మనం పుట్టి పెరిగిన గ్రామాన్ని ఏ హోదాలో ఉన్న ఎంత దూరంలో ఉన్న ఊరు మర్చిపోవద్దని అన్నారు. ఎక్కడ స్థిరపడ్డ ఊరు మర్చిపోకుండా ఉన్నా రమేష్ ను యాదగిరిని స్వామిని రణం శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూషణం మాంమిడ్ల నాగరాజు, నర్సింలు, రాంచందర్ గౌడ్, లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ ప్రారంభం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి17:

ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో స్థానిక యువకులు ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక యువకుడు దయానంద్ నాయక్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు ఆధార్ కార్డు తో పాటు ఒక వెయ్యి రూపాయలు చెల్లించి అడ్మిషన్ తీసుకోవాలని, ఫైనాల్గా బహుమతి గెలిపోందిన జట్టుకు మొదటి బహుమతి గా పదివేల రూపాయల నగదు, ద్వితీయ ఐదు వేలు మరియు కప్పు అందజెస్తారని తెలిపారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు నరేందర్ యాదవ్ 8185035654, అజీమ్ 8179523239, పవన్ గౌడ్ 7036737505, ఫోన్ నంబర్లకు సంప్రదించాలనీ తెలిపారు. ఈ కార్యాక్రమం లో ప్రవీణ్ యాదవ్, నరేందర్ యాదవ్,వర్షిత్ గౌడ్, సతీష్ గౌడ్, మారుతీ, ఆదర్శ్, సాయి, పలు గ్రామాల నుండి వచ్చిన క్రికెట్ టీ ల క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.



# వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 17 : కమ్మర్ పల్లి వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామ రైతు వేదిక భవనంలో సోమవారం డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పడగల్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిరాం రాజ్ మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధి చింత శ్రీనివాస్ మాట్లాడుతూ డి ఎస్ ఆర్ పద్ధతి, తడి పొడి విధానం, డ్రమ్ సీడర్ పద్ధతి పై అవగాహన కల్పించారు. వీటి ద్వారా వరి సాగులో కూలీల కొరతను అధిగమించడానికి, తక్కువ ఖర్చుతో ఆదాయం పెంచుకోవచ్చని, రైతులు ఈ పద్ధతులు అవలంబించాలని కోరారు. వరి సాగులో నీటిని ఆదా చేసుకునే పద్ధతులను రైతులు అమలు చేసుకోవాలన్నారు. వరిలో కలుపుకు తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని, కేవలం 45 తడులతో తడి పొడి విధానం పాటించి సాగు చేయవచ్చని సూచించారు. నీరు వృధా కాకుండా యాసంగిలో పంట చివరి దశ వరకు పొలాలకు సాగు నీరు పెట్టుకోవచ్చు అన్నారు. ఈ విధానంలో 30 సెంటీమీటర్ల ఎడబ్ల్యుడి పైపును 15 సెంటీమీటర్ల వరకు రెండు సెంటీమీటర్ల ఎడంలో రంధ్రాలు చేసుకొని, జల్లెడ మాదిరి తయారు చేసుకుని దీన్ని పొలం గట్టు నుంచి మీటర్ దూరంలో రంధ్రాలు భూమికి సమాంతరంగా మునిగిపోయేలా అమర్చుకోవాలని సూచించారు. భూ ఉపరితలం నుంచి ఐదు సెంటీమీటర్ల వరకు నీరు కిందకు పడిపోయినప్పుడు ఐదు సెంటీమీటర్ల మాత్రమే నీటిని అందించాలని రైతులకు సూచించారు.

ఈ పద్ధతి పాటిస్తే నీటి వృధాను అరికట్టడంతో పాటు వరి పంట నుండి వెలువడే మీథేన్ వాయు వల్ల కలిగే గ్లోబల్ వార్మింగ్ ని తగ్గించవచ్చు అన్నారు. తద్వారా మనకు తెలియజేయకుండానే పర్యావరణ కాపాడుకోవడంతో పాటు 15 నుంచి 30% దిగుబడి సాధించవచ్చు అని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు రైతులకు ఏ డబ్ల్యుడి పైపులు ఉచితంగా అందజేశారు. రైతులు వరి పంట కొయ్యలను కాల్చవద్దని వారు సూచించారు. వాతావరణం, పర్యావరణంపై ఫౌండేషన్ కార్యక్రమం వివరాలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు రాజేశ్వర్, శ్రీనివాస్, రాజశేఖర్, గంగాధర్, రంజిత్, దశరథ్, రాజేష్, రమేష్, చిన్న భోజన్న, మల్లయ్య, రంజిత్, సంతయ్య, తలారి జాన్ రాజు, నేరెళ్ల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ మహమ్మారిపై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు..




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 17: విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను ఆహ్వానించాలి తల్లిదండ్రులలో అవగాహన కల్పించిన వినియోదారుల రూరల్ డివిజన్ కమిటీ నిజామాబాద్ జిల్లా రూరల్ డివిజన్ అధ్యక్షుడు యాటకార్ల దేవేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వర్మ ల ఆద్వర్యంలో పడ్కాల్ అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశము పై చైతన్య సదస్సు జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు.

ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడం, క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. అనంతరం జక్రాన్ పల్లి మండల తహసిల్దార్ . కిరణ్మయి కలిసిన వినియోగదారుల ప్రతినిధులు విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు

ఈ క్రమంలో తహసిల్దార్ కిరణ్మయి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆహార కల్తీ పై చైతన్య సదస్సులు అవసరమని, ఈ కార్యక్రమాలు చేపడుతున్న వినియోగదారుల ప్రతినిధులను అభినందించారు. విజిలెన్స్ కమిటీలలో వినియోగదారుల ప్రతినిధులను తప్పనిసరిగా నియమిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు.

కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ,రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్,గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్,అంగన్వాడీ సూపర్వైజర్ల రాణి అంగన్వాడి టీచర్,శోభ, అంగన్వాడి వెల్పర్స్, విద్యార్థిని విద్యార్థులు బాలింతలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొని వంట నూనెలు, కందిపప్పు, ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వలలో జాగ్రత్తల పై నేడు జక్రానపల్లి లోని రెండు సెంటర్లు హుస్నాబాద్ గల్లీలో రెండు, పడ్కాల్ లలో అంగన్వాడీ కార్యకర్తలను చైతన్య వంతులను చేశారు.





# భిక్కనూరులో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు...

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో సోమవారం రాత్రి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రంతో కూడిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బాణాసంచ కాల్చి ఆనందం హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గత పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లింది అన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందని వారు విమర్శించారు. రానున్న అన్ని ఎన్నికల్లోను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీలదే భవిష్యత్తు రాజకీయాలు

## -టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
## - బీజేపీ,బీఆర్ఎస్ ను కలవరపెట్టుతున్న బీసీ వాదం
## - పార్టీ నేతలుగా బీసీలకు అవకాశం ఇస్తారా? లేదా?

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల్లో బీసీ వాదం మరోసారి తెరమీదికి వచ్చింది. ఈ సారి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో బీసీలదే రాజ్యాధికారం అంటు ఆయన చేసిన వ్యాఖ్యలు తాజాగా దుమారానికి దారితీసినట్లే అని చెప్పకతప్పదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఆదేళ్లు రెడ్డి సమాజాకి వర్గానికి చెందిన వారే రాష్ట్రానికి సీఎంగా పని చేస్తారని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బీసీలు రాష్ట్రాన్ని పాలిస్తారని ఆయన జోస్యం చెప్పారు. అంటే భవిష్యత్తు రాజకీయాలు మొత్తం బీసీలదే అని తెలుస్తుంది. కాగా గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ కూడా ఇదే విషయాన్ని బహిరంగంగా చెప్పి సంచలంగా మారారు. ఆయన తీన్మార్ మల్లన్న ఆలియాస్ చింతపండు నవీన్ సైతం ఇదే విషయాన్ని తెరమీదికి తీసుకువచ్చారు. దీనితో తెలంగాణ రాష్ట్రంలో బీసీ నినాధం హాట్ హాట్ గా మారింది.

**బీఆర్ఎస్ కంటిమీద కునుకులేకుండా బీసీ వాదం?**

కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం మిగతా రాజకీయ పార్టీ నేతలకు పెను సవాలుగా మారిందని చెప్పక తప్పదు. కారణం ఆయా పార్టీలు బీసీ పేరు చెప్పుకుని ఓట్లను సొమ్ము చేసుకోవమే తప్పా వారికి న్యాయం చేసింది ఏం లేదని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేశారు. ఇక బీఆర్ఎస్ లో కేసీఆర్ ను నేరుగా టార్గెట్ చేశారని తెలుస్తుంది. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుని బీసీ నేతకు అప్పగిస్తారా? లేదా అన్ని ప్రశ్న తెరమీదికి వస్తుంది. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు మారుతారని సమాచారం వినిపిస్తుంది.

ఇదే అంశం రాబోయే రోజుల్లో కీలకంగా మారేందుకు అవకాశం ఉంది. దీనితో బీఆర్ఎస్ ను బీసీ వాదంతో దెప్పకొట్టేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. నిజానికి బీఆర్ఎస్ లో కుటుంబ సభ్యులే కీలక పాత్ర పోషిస్తున్నారు. కేసీఆర్ పార్టీని నడిపిస్తున్నారు. ఆయనే జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఆయన కుమారుడు కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. నేటికి ఆయనే కొనసాగుతున్నారు. మరోవైపు పార్టీ అధ్యక్ష పదవి కోసం పలువురు పెద్ద ఎత్తున పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనితో ఆ పార్టీలో ఉన్నబీసీ నేతలు ఆ పదవి పై ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. దీనితో బీసీలకు కేసీఆర్ న్యాయం చేస్తారా లేదా అన్నది భవిష్యత్తులో తేల నుంది.



**బీజేపీలో బీసీ నేతకు పార్టీ పగ్గాలు?**

తెలంగాణ బీజేపీలో బీసీ వాదం వినిపిస్తుంది. తాజాగా బీసీలకు పార్టీ ఆధ్యక్ష పదవి అప్పగించాలని పార్టీలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దీనితో ఆపార్టీ అధ్యక్షుడుగా బీసీ నేతకు బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. కాగా ఎంపీ ఈటల రాజేందర్ ను పార్టీ అధ్యక్షుడిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తుంది. కానీ కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ సైతం పార్టీ అధ్యక్షుడుగా నియమిస్తే పార్టీని ప్రజల్లోకి తీసుకువెల్లడంతో పాటు భవిష్యత్తులో అధికారంలోకి తీసుకువస్తారన్న ఆశలు పెట్టుకున్నారు పార్టీ పెద్దలు. నిజానికి గత ఎన్నికల్లోనే పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉండగా, పార్టీ అధ్యక్ష పదవి నుండి బండి సంజయ్ ను తప్పించడంతో ఆ ఆశలు అడిఆశలయ్యని చెప్పక తప్పదు. దీనితో మరోసారి బండి సంజయ్ కు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశాలు కూడా ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బీసీ నినాదం హాట్ టాఫిక్ గా మారడంతో అందరి చూపులు బీసీల వైపు మళ్లాయి. రాష్ట్రంతో పాటు మున్సిపాల్టీ, పంచాయితీ ఎన్నికల్లో వారికి పెద్దపీఠ వేసి ఎన్నికల భరిలో నిలువాలని పెద్ద ఎత్తున డిమాండ్ వస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జనాభ లెక్కలు చేసి తమ విధివిధానాలను ప్రజల ముందు పెట్టింది. ఈ అంశం వారికి కలిసివస్తుంది పార్టీ నేతలు భావిస్తున్నారు. కాగా బీఆర్ఎస్, బీజేపీలు బీసీ నినాధంను ఎత్తుకుంటారా లేక వదిలేస్తారా అన్నిది మాత్రం తెలియాల్సింది ఉంది. రాబోయే రోజుల్లో బీసీ ఓట్లను పరిగణలోకి తీసుకుని ఎన్నికల భరిలో నిలిచే పార్టీకి మాత్రమే రాజకీయ మనుగడ ఉంటుందని బీసీ నినాదంను చూస్తే తెలుస్తుంది. అన్ని కాంగ్రెసేతర పార్టీలు వారికి ప్రాధాన్యత ఇస్తారా లేదా అన్నది భవిష్యత్తులో తేలనుంది.

# ప్రజా కలం కథనానికి స్పందన





ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
12 Feb 2025 - Page 5 }
https://epaper.prajakalam.com/clip/42986

నిలిచిన పారిశుద్ధ్య పనులు..
ఇబ్బందుల్లో ప్రజలు

రాయికల్, ఫిబ్రవరి 11 (ప్రజాకలం ప్రతినిధి) : రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని వార్డులో సుమారు గత 20 రోజులుగా పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి కాలువ ఎక్కడికక్కడ మురుగు నీటితో నిండిపోవడంతో తీవ్ర దుర్గధం వెదజల్లి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. గ్రామం లోని 9వ వార్డులోని గంగపుత్ర కాలనీ లోని ఓ వీధిలో సుమారు గత 20 రోజు లుగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపో యింది. అక్కడ నివసించే ప్రజలతో పాటు ఆ రోడ్డు గుండా వెళ్లే జనాలు తీవ్ర దుర్గంధం కారణంగా అవస్థలు పడుతున్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఫలితంగా మురుగు కాలువలో నీరు నిలిచిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులను చేపట్టాలని వార్డు మాజీ మెంబర్ ఆర్మూరి రాజుతో పాటు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజా కలం ప్రతినిధి)

ఈనెల 11న ప్రజా కలం పత్రికలో ప్రచురితమైన "నిలిచిన పారిశుద్ధ్య పనులు.. ఇబ్బందుల్లో ప్రజలు" అనే కథనానికి సంబంధిత అధికారులు స్పందించి, రామాజీపేట గ్రామంలో పేరుకుపోయిన చెత్తను, డ్రైనేజీ లైన్లను శుభ్రం చేసి, మురుగు నీటి నిలిచిపోవడం ఆపారు. గ్రామంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విషయం వెలుగులోకి వచ్చిన తరువాత, అధికారులు వెంటనే స్పందించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా, రామాజీపేట గ్రామంలోని స్థానికులు ప్రజా కలం ప్రతినిధిని అభినందించారు. వారు, ఈ కథనం ద్వారా తమ సమస్యలను చర్చకు తెచ్చినందుకు పత్రిక, ప్రత్యేకంగా ప్రజా కలం ప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, గ్రామంలోని ప్రజలు, ఈ తరం తరువాత పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు కొనసాగించడానికి ప్రభుత్వ అధికారులు క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

### కంటోన్మెంట్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఫనులు
# నేతలను అభివృద్ధి ఫనులు
### రాజకీయాలు వద్దు, అభివృద్ధి ముద్దు

కంటోన్మెంట్:ఫిబ్రవరి17: ప్రజాకలం కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరో వ వార్డు టెంపుల్ రాక్ ఎన్ క్లేవ్ లో రూ. 37.6 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు భానుక నర్మదా మల్లికార్జున్, సదా కేశవరెడ్డి, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ,మాజీ మంత్రి వేణుగోపాల చారి,కంటోన్మెంట్ ఇంజనీర్ లు తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కోసం పార్టీలు వేరైనా అందరితో కలిసి పని చేస్తామన్నారు. కాంట్రాక్టర్లు తొందరగా ఈ పనులు పూర్తి చేయాలి అన్ని రామకృష్ణ సాచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు బానుక మల్లికార్జున్,కంటోన్మెంట్ ఇంజనీర్లు ఫణి కుమార్, జిష్ణు, కాలనీ ప్రెసిడెంట్ మురుగేషన్, స్థానిక బిజెపి నాయకులు,కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరిలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

మల్కాజిగిరి,ఫిబ్రవరి17,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కే చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు మల్కాజిగిరిలో ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం జరిగిన ఈ వేడుకల్లో మల్కాజిగిరి చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి కేకులు కట్ చేశారు.



అనంతరం మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల సుదీర్ఘ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో సుభిక్షంగా వర్ధిల్లిందని,అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే రోజులలో కూడా ఇలాంటి ముఖ్యమంత్రి కెసిఆర్ తోని మరింత అభివృద్ధి చెందడానికి సమయం త్వరలోనే ఉందని అది రానుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,సీనియర్ పార్టీ నాయకులు జగదీష్ గౌడ్,జెసి వెంకన్న,మురుగేష్,జీకే హనుమంతరావు,రాము యాదవ్,రామచెర్ల నర్సింగ్,మధుసూదన్ రెడ్డి, అమినుద్దీన్,శేఖర్ గౌడ్, అనిల్,శ్రీరామ్ ఉపేందర్, నీలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సరస్వతి పరిషత్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్,ఫిబ్రవరి17,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ సరస్వతి పరిషత్ లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని మరియు భారత దేశం లోనే ఇంత తొందరగా తీవ్ర వ్యతిరేకత మూటకట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రానున్న రోజుల్లో తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.



# అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి 'తెలంగాణ సాధించిన ఘనుడు కేసీఆర్'

## - దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిచిన ఘనత ఆయనకే దక్కింది
## - స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెట్టండి
## - మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్
## - ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ, కేక్ కటింగ్
## - అన్నదానం నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు




ఎల్లారెడ్డి ఫిబ్రవరి 17 ప్రజా కలం ప్రతినిధి :

దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఘనుడు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ తెలంగాణ జెండా పట్టిన రోజు ఎగతాళి చేసిన వారే నేడు ఆయా పార్టీలో ఎన్నో పదవులు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేవలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం వల్లే వారికి పదవులు దాకా అని ఎందుకు మాజీ సీఎం కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్ నాయకత్వ పటిమను ఎవరు కాదనలేరన్నారు. పదవులు ఎప్పుడు శాశ్వతం కావని సీఎం రేవంత్ ఆయన క్యాబినెట్ లోని మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్షాలను విమర్శించడం మానుకొని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించి పాలన కొనసాగించాలన్నారు. అంతకు ముందు ఆయన స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేపట్టారు. అనంతరం ఆయన కోళ్ల ఫారం లో (ఫామ్ హౌస్ లో) కెసిఆర్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**మాట తప్పిన కాంగ్రెస్ నాయకులకు కర్రగాల్చి వాతపెట్టాలి...**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా కాలం వెళ్ళదీస్తుందని ఆయన విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అమలు కావడం లేదని, రైతు భరోసా సైతం ఇచ్చిన మాట ప్రకారం ఇవ్వడం లేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కింది అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

**గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపే చూస్తున్నా రు**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేతిలో మోసపోయిన ప్రజలు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యమత్యంతో పనిచేసి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ, సహకార సంఘాల ఎన్నికలలో బీఆర్ఎస్ జండా ఎగరవేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన సూచించారు.

**నియోజకవర్గానికి గత 15 నెలల్లో రూ.15 లక్షల కూడా తేలేని ఎమ్మెల్యే....**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నియోజకవర్గం అభివృద్ధి కోసం కనీసం రూ. 15 లక్షలు కూడా తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన నిధులకే ఇప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయకులు కొబ్బరికాయల కొడుతూ సోషల్ మీడియాలో విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు ఆదిమూలం సతీష్ కుమార్, పట్లోళ్ల జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, తాడ్వాయి, లింగంపేట, గాంధారి మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com